http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

సోమవారం 9 అక్టోబర్ 2023

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# కాంగ్రెస్ బిగ్‌ప్లాన్



## తెలంగాణలో రాహుల్ గాంధీ బస్సు యాత్ర

- ఈ నెల 10న షెడ్యూల్, రూట్ మ్యాప్ ఖరారు!
- తెలంగాణలో ఎన్నికల వాతావరణం
- సమాయత్తమవుతున్న ప్రధాన పార్టీలు
- మూడ్రోజుల పాటు రాహుల్ బస్సు యాత్ర
- ఈ నెల 19 నుంచి 21 వరకు రాహుల్ రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో పర్యటించనున్నట్టు తెలుస్తోంది.
- 7 లేదా 8వ తేదీల్లో షెడ్యూల్ విడుదల అవుతుందనే జోరుగా ప్రచారం
- బీఆర్ఎస్ నుంచి వలస వచ్చిన నాయకుల చేరికతో కాంగ్రెస్ పార్టీలో జోష్

**అగ్నిధారన్యూస్ హైదరాబాద్**

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల వేడి పతాక స్థాయికి చేరుకుంటోంది. అక్టోబర్ 10వ తేదీ లోపే ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడం ఖాయంగా కనిపిస్తోంది. 7 లేదా 8వ తేదీల్లో షెడ్యూల్ విడుదల అవుతుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. సరిగ్గా నెల రోజుల తరువాత పోలింగ్ ఉండొచ్చనే అంచనాలు వ్యక్తమౌతోన్నాయి. వరుసగా మూడోసారి అధికారంలోకి రావడానికి అధికార

-మిగతా3లో



## ఆ 30 సీట్లలో
# తీవ్ర పోటీ

- కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ సమావేశం..
- ఇప్పటికే 70 స్థానాల్లో అభ్యర్థుల జాబితా ఫైనల్
- ఆ 30 నియోజకవర్గాల్లో అభ్యర్థుల బలాబలాలపై కాంగ్రెస్ పార్టీ ఫ్లాష్ సర్వే

**అగ్నిధారన్యూస్ ఢిల్లీ:**

తెలంగాణలో ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికలో తలమునకలైంది. ఇప్పటికే స్క్రీనింగ్ కమిటీ 70 స్థానాల్లో అభ్యర్థుల జాబితాను ఫైనల్ చేసింది. మిగిలిన సీట్లలో అభ్యర్థుల ఎంపిక కోసం నేడు ఢిల్లీలో కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ సమావేశం నిర్వహించింది. 30 సీట్లలో అభ్యర్థుల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. దీంతో ఆ 30 నియోజకవర్గాల్లో అభ్యర్థుల బలాబలాలపై కాంగ్రెస్ పార్టీ ఫ్లాష్ సర్వే నిర్వహించింది. సర్వే రిపోర్ట్ ఆధారంగా అభ్యర్థులను స్క్రీనింగ్ కమిటీ ఖరారు చేయనుంది. నేడు మరిన్ని సీట్లలో అభ్యర్థులను స్క్రీనింగ్ కమిటీ ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ వార్ రూమ్ ఎదుట కాంగ్రెస్ టికెట్ ఆశావహులు ధర్నా నిర్వహించారు. ఓయూ విద్యార్థులకు టిక్కెట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఉదయపూర్ డిక్లరేషన్ అమలు చేయాలని నినాదాలు చేశారు.

-మిగతా3లో

## అఫ్గాన్ భూకంప విలయం..



- 2000 మంది మృతి
- భూకంప తీవ్రతకు భారీ స్థాయిలో ప్రాణనష్టం
- మరణాల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం
- దాదాపు 400కు పైగా ఇళ్లు నేలకూలాయి.

2

## కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే
# నట్టేట మునిగినట్లే

- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
- కాంగ్రెస్ దుష్ట పరిపాలనతో తెలంగాణ ప్రజలు తీవ్రంగా నష్టపోయారు
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు. జనాలకి ఇచ్చేది లేదు
- 75 ఏళ్ల భారత స్వాతంత్రంలో కాంగ్రెస్,బీజేపీ పార్టీలు దళితులను అన్ని రకాల మోసం చేశాయి
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తున్నది కేవలం మన తెలంగాణ ప్రభుత్వమే



**అగ్నిధారన్యూస్ తొర్రూరు/ మహబూబాబాద్**


కాంగ్రెస్ పార్టీ బ్రోకర్ మాటలను నమ్మొద్దు. వాళ్లు డబ్బు సంచులతో వచ్చి ఉపన్యాసాలు దంచిపోతారు. ప్రజలకు మొండి చేయి చూపిస్తారు. ఎప్పటికైనా తెలంగాణకు సీఎం కేసీఆర్ పరిపాలనే శ్రీరామరక్ష. సార్ ను నమ్ముకుంటే మనం చల్లంగా ఉంటామని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణంలో ప్రముఖ రియాల్టర్ బొమ్మన బోయిన రాజేందర్ యాదవ్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

కాగా, ఆయన ఈరోజు తొర్రూరులో భారీగా నిర్వహించిన యాదవ సింహ గర్జన కార్యక్రమంలో మంత్రి

-మిగతా3లో

## ఆ సెగ్మెంట్లపై
# ప్రత్యేక నిఘా!

- భారీగా నిధుల వరద పొందనుందని అంచనా!
- నిరోధానికి పకడ్బందీ చర్యలు..
- ఐదు లక్షల కంటే ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి!
- ధనం, మద్యం ప్రవాహం జరిగినట్లు గుర్తించిన కేంద్ర ఎన్నికల సంఘం..
- ధనం, మద్యానికి తావులేదు.. ఉన్నతాధికారుల ఆదేశం!
- అంబర్‌పేట, ఘట్‌కేసర్ తదితర ప్రాంతాల్లో స్పెషల్ ఆపరేషన్లు..




**అగ్నిధారన్యూస్ హైదరాబాద్:**

త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మద్యం, ధన ప్రవాహం, డ్రగ్స్ సరఫరా కట్టడికి పటిష్టమైన పకడ్బందీ చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఇందుకుగాను వివిధ విభాగాలతో ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టుల్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా, రాష్ట్రంలోనే ఓటర్ల సంఖ్య అత్యధికంగా.. ఐదు లక్షల కంటే ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఓటర్లు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో డబ్బు, మద్యం ప్రవాహం కూడా ఎక్కువే ఉంటుంది కనుక.. వాటిపై స్పెషల్ నిఘా వేయనున్నట్లు

-మిగతా3లో



## ఇండియన్ ఫుడ్‌కు
# భారీ డిమాండ్

- భారత్‌ను వేడుకుంటున్న దేశాలు
- భారత్ నుంచి చికెన్, డైరీ, బాస్మతి రైస్, ఆక్వా, గోధుమ ఉత్పత్తులకు మధ్యప్రాచ్య దేశాలలో భారీ డిమాండ్
- ఫ్రోజెన్ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి భారతదేశానికి భారీ అవకాశాలు

2

# మనిషి అవసరం లేకుండానే..

*24 గంటలూ 'చాయ్'!*

*మొదటి 'టీ' ఏటీఎం..*




- సిటీలో మొదటి 'టీ' ఏటీఏం ప్రారంభం!
- ఏఐ-ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్‌తో..
- ఎల్బీనగర్ ఎల్‌పీటీ మార్కెట్ వేదికగా ప్రారంభం!
- ప్రతి మూలలో డబ్ల్యూటీసీ మెషీన్‌లను విస్తరించేందుకు ప్రణాళికలు..

2

# ఇండియన్ ఫుడ్‌కు భారీ డిమాండ్

భారతీయ ఆహార ఉత్పత్తులకు బయటి దేశాల్లో భారీ డిమాండ్ ఉంటోంది. అందుకు అనుగుణంగా దిగుమతులకు వీలు కల్పించాలని ఆయా దేశాలు భారత్‌ను వేడుకుంటున్నాయి. భారత్ నుంచి చికెన్, డైరీ, బాస్మతి రైస్, ఆక్వా, గోధుమ ఉత్పత్తులకు మధ్యప్రాచ్య దేశాలలో భారీ డిమాండ్ ఉందని యుఏఈ ఆహార పరిశ్రమ తెలిపింది. వీటి దిగుమతుల కోసం భారత ప్రభుత్వ మద్దతును కోరుతోంది. అగ్రికల్చరల్ – ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ సమన్వయంతో ధ్రువీకరణ ప్రక్రియలు సజావుగా జరిగేలా సహకరించాలని యూఏఈ ఆహార పరిశ్రమ భారత్‌ను కోరింది. బహ్రెయిన్, కువైట్, సుల్తానేట్ ఆఫ్ ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఏఈ) వంటి దేశాలలో ఆహార ఉత్పత్తుల ఎగుమతులను పెంచడానికి భారత ఉత్పత్తుల అధిక నాణ్యత ప్యాకేజింగ్ సహాయపడుతుందని పేర్కొంటోంది. ఇటీవల యూఏఈలో పర్యటించిన భారత వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అక్కడి దిగుమతిదారులతో వివరణాత్మక చర్చలు జరిపారు. భారత్ నుంచి ఎగుమతులను పెంచే మార్గాలపై చర్చించారు. ఈ దేశాలలో ఫ్రోజెన్ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి భారతదేశానికి భారీ అవకాశాలు ఉన్నాయని గ్లోబల్ ఫుడ్ ఇండస్ట్రీస్ – సేల్స్ %ఖూజు% హెడ్ నిస్సార్ తలంగర అన్నారు.

**బాస్మతి బియ్యానికి డిమాండ్**

భారతీయ బాస్మతి బియ్యానికి డిమాండ్ ఉందని, ఈ బియ్యంపై కనీస ఎగుమతి ధర తగ్గింపు భారత్ ఎగుమతులను పెంచడంలో సహాయపడుతుందని ఒమన్‌కు చెందిన ఖిమ్జీ రాందాస్ గ్రూప్ ప్రతినిధి చెప్పారు. ప్రస్తుతం టన్నుకు 1,200 డాలర్లుగా ఉన్న %వీజూ%ని 850 డాలర్లకు తగ్గించాలని ప్రభుత్వం పరిశీలిస్తోంది.



జీసీసీ (గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్) దేశాల నుంచి మరొక దిగుమతిదారు హలాల్ సర్టిఫికేషన్ సమస్యను లేవనెత్తారు. భారత్‌లో అత్యంత మెరుగైన హలాల్ మాంసం ధ్రువీకరణ వ్యవస్థ ఉంది. అల్లానాసన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫౌజాన్ అలవి మాట్లాడుతూ భారత్, యూఏఈ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మాంసం ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించడంలో సహాయపడుతుందన్నారు. చోయిత్రమ్స్ హెడ్ (రిటైల్ ప్రొక్యూర్‌మెంట్) కీర్తి మేఘనాని కూడా ఇదే విధమైన అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఉత్పత్తుల ప్యాకేజింగ్‌పై దృష్టి పెట్టడం వల్ల యూఏఈ, ఇతర గల్ఫ్ ప్రాంత దేశాలతో వాణిజ్యాన్ని పెంచుకోవడానికి భారతీయ ఎగుమతిదారులు సహాయపడతారన్నారు. యాప్‌కార్ఫ్ హోల్డింగ్ చైర్మన్ నితేష్ వేద్ మాట్లాడుతూ ఇక్కడ ఏపీఈడీఏ కార్యాలయం ఏర్పాటు చేయడం వల్ల ఆహార పరిశ్రమకు దోహదపడుతుందని సూచించారు. గ్రూప్‌కు చెందిన మరో దిగుమతిదారు మాట్లాడుతూ భారతీయ కుటీర పరిశ్రమలు తయారు చేసే ఉత్పత్తులకు డిమాండ్ ఉందని, దీని కోసం భారతదేశం ప్రమాణాలు, ప్యాకేజింగ్, లేబులింగ్‌కు సంబంధించిన సమస్యలను చూడాల్సి ఉందని చెప్పారు. భారత్-యూఏఈ వాణిజ్య ఒప్పందం గతేడాది మేలో అమల్లోకి వచ్చింది. దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 2021-22లో 72.9 బిలియన్ డాలర్ల నుంచి 2022-23లో 84.9 బిలియన్ డాలర్లకు పెరిగింది.

## యువకుడి బ్యాంక్ ఖాతాలో 753 కోట్లు



**చైన్నై:** ఇటీవల కాలంగా బ్యాంకు అధికారులు, సిబ్బంది చేస్తున్న పొరబాట్లు, నిర్లక్ష్యం కారణంగా మరొకరి ఖాతాల్లోకి కోట్ల రూపాయలు జమ కావడంతో, ఆ తర్వాత అవి వెనక్కి వెళ్లడం తమిళనాట పరిపాటిగా మారింది. గత నెల కాల్ ట్యాక్సీ డ్రైవర్ రాజ్‌కుమార్ ఖాతాలో ఏకంగా 9 వేల కోట్లను తమిళనాడు మార్కంటైల్ బ్యాంక్ నుంచి జమ అయ్యింది. ఇది మరవక ముందే కొటాక్ మహేంద్ర బ్యాంక్ నుంచి రూ.756 కోట్లు తంజావూరులోని ఓ యువకుడి ఖాతాలోకి వచ్చి చేరింది. ఖాతాదారుల ప్రేమయం లేకుండానే వెనక్కి ఆ మొత్తాలను బ్యాంక్ వర్గాలు తీసుకునేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో శనివారం చైన్నై తేనాంపేటలోని ఓ మెడికల్ షాపులో పని చేస్తున్న మహ్మద్ ఇద్రిష్ అనే యువకుడి ఖాతాలోకి రూ. 753 కోట్ల 44 లక్షలు జమ అయ్యాయి. ఇది చూసిన ఆ యువకుడి బ్యాంకర్లకు సమాచారం ఇవ్వగా, ఏకంగా అతడి ఖాతాను సీజ్ చేసి పడేయడంతో వ్యవహారం మీడియాకు చేరింది.

**సరైన సమాధానం ఇవ్వకుండా..**

మహ్మద్ ఇద్రిష్ శుక్రవారం తన ఖాతా నుంచి ఓ మిత్రుడికి రూ. 2 వేలు, మరో మిత్రుడికి రూ. 100 నగదు బదిలీ చేశాడు. ఆ తర్వాత అతడి బ్యాంక్ ఖాతాలోకి పెద్దఎత్తున నగదు జమ అయినట్లుగా ఎస్ఎంఎస్ వచ్చింది. దీనిని పెద్దగా అతడు పట్టించుకోలేదు. శుక్రవారం ఉదయం తన ఖాతాను చెక్ చేసుకున్నారు. తన ఖాతాలో రూ. 753 కోట్ల 44 లక్షలు బ్యాలెన్స్ ఉండడంతో షాక్‌కు గురయ్యాడు. ఈ విషయంగా సంబంధిత బ్యాంక్ సేవా కేంద్రాన్ని సంప్రదించినా పట్టించుకోలేదు. చివరకు బ్యాంక్ నెంబర్ ఆధారంగా మేనేజర్‌ను సంప్రదించాడు. ఈ సమాచారంతో ఆ బ్యాంక్ వర్గాలు ఆగమేఘాలపై అతడి ఖాతాను సీజ్ చేయడం గమనార్హం. తనకు పెద్దఎత్తున సొమ్ము వచ్చినట్టు సమాచారం ఇస్తే, చివరకు తన ఖాతాను సీజ్ చేశారని, తనకు సరైన సమాధానం ఇవ్వడం లేదంటూ ఆ యువకుడు మీడియా దృష్టికి తీసుకు రావడంతో తాజా వ్యవహారం వెలుగులోకి వచ్చినట్లయ్యింది.

# బిల్డింగ్‌ను ఢీకొని 1000 పక్షులు ఎందుకు మృతిచెందాయి?



అమెరికాలోని చికాగోలో ఇటీవల ఒక్కరోజులో 1000 పక్షులు మృతి చెందడం సంచలనం కలిగించింది. ఆ పక్షులు శీతాకాలపు వలస కోసం దక్షిణ అమెరికా మైదానాలకు తరలివెళ్లాయి. అక్కడి నుండి ఉత్తర అమెరికాకు తిరిగి వస్తుండగా, చికాగోలోని మెక్‌కార్మిక్ ప్లేస్ సమీపంలో ఒకటిన్నర మైళ్ల వ్యాసార్థంలో పక్షులు చనిపోయి కుప్పలుగా పడిపోయాయి. స్థానికులు ఆ పక్షులకు ఆసుపత్రులకు తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు వాటి మరణానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. పక్షులు ఇలా చనిపోవడానికి కారణం అవి భవనాన్ని ఢీకొని కింద పడిపోవడమేనని నిపుణులు చెబుతున్నారు. ఈ సందర్భంగా చికాగో బర్డ్ కొలిజన్ మానిటర్స్ డైరెక్టర్ అన్నెట్ ప్రిన్స్ మాట్లాడుతూ భవనం సమీపంలో పక్షులు నేలకొరిగాయని తెలిపారు. వీటిలో మృతిచెందిన, గాయపడిన పక్షులు ఉన్నాయి. దాదాపు 1.5 మిలియన్ పక్షులు ఇక్కడి నుంచి వలస వెళుతుంటాయి. వీటిలో టేనస్సీ వార్బ్లర్స్, హెర్మిట్ థ్రష్‌లు, అమెరికన్ వుడ్‌కాక్స్, ఇతర రకాల సాంగ్‌బర్డ్‌లు ఉంటాయి. యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్రన్ అంటారియోలో కిటికీలకు తగిలి చనిపోయే పక్షులపై పరిశోధన చేసిన బ్రెండన్ శామ్యూల్స్.. కిటికీకి తగిలిన ప్రతి పక్షి చనిపోదని చెప్పారు. పక్షుల మరణాలకు గాలి, వర్షం, పొగమంచు వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులు కారణం కావచ్చన్నారు. అమెరికన్ బర్డ్ కన్జర్వెన్సీకి చెందిన బ్రియాన్ లెంజ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఒక బిలియన్ పక్షులు గాజు కిటికీలను ఢీకొనడంతో చనిపోతున్నాయన్నారు. పక్షులు అద్దంలో తమ ప్రతిబింబాన్ని చూసినప్పుడు, భయపడి కిందపడి చనిపోతాయన్నారు. ఇటువంటి సందర్భాల్లో కొన్ని పక్షులు గాయపడతాయన్నారు. భవనాల లైట్లు స్విచ్ ఆఫ్ చేయడం పక్షుల మరణాలను తగ్గించడానికి ఒక మార్గంమని పేర్కొన్నారు చికాగోలో పక్షుల మరణాలపై 2021లో జరిపిన ఒక అధ్యయనంలో పెద్ద భవనాల్లో సగం లైట్లు ఆఫ్ చేయడం వల్ల పక్షుల ఢీకొనడం 6 నుంచి 11 రెట్లు తగ్గుతుందని తేలింది.

# బీజేపీలో బిగ్ ట్విస్ట్.. తన తండ్రికి టికెట్ ఇవ్వొద్దన్న కూతురు



**జైపూర్:** ఈ ఏడాది చివరలో ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు ప్లాన్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాజస్థాన్‌లోని బీజేపీలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. తన తండ్రికి టికెట్ ఇవ్వొదంటూ బీజేపీ మాజీ ఎమ్మెల్యే కూతురు నిరసనలు తెలిపింది. దీంతో, అక్కడ పొలిటికల్ వాతావరణం హాట్ టాపిక్‌గా మారింది. వివరాల ప్రకారం.. రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల ప్రకటనకు ముందే బీజేపీలో ట్విస్ట్ చోటుచేసుకుంది. మాజీ ఎమ్మెల్యే అయిన తన తండ్రికి పార్టీ టిక్కెట్ ఇవ్వద్దంటూ ఆయన కుమార్తెనే అధిష్ఠానానికి అల్టిమేటం ఇచ్చింది. ఒకవేళ టిక్కెట్ ఇస్తే తన తండ్రిపై రెబల్ అభ్యర్థిని బరిలోకి దింపి, ఇతర టిక్కెట్ ఆశావహులతో కలిసి ఓడిస్తానని హెచ్చరించడం రాజస్థాన్ రాజకీయాల్లో ప్రస్తుతం సంచలనంగా మారింది. మాజీ ఎమ్మెల్యే జయరామ్ జాటవ్ కూతురు మీనా జాటవ్ బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిసి తన తండ్రికి టిక్కెట్ ఇవ్వవద్దని కోరారు. దీంతో, వీరి వ్యవహారం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. మరోవైపు.. తన ఆస్తులను కొట్టేసేందుకు స్వయానా తన తండ్రే కుట్రలు చేస్తున్నారని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. అలాంటి వ్యక్తి సామాన్య ప్రజలకు ఏం న్యాయం చేస్తాడని ప్రశ్నించారు. అంతేకాకుండా తన కొడుకును కూడా చంపించాలని చూస్తున్నాడని మీనా జాటవ్ ఆరోపించారు. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాజస్థాన్‌లో గెలుపే లక్ష్యంగా బీజేపీ ప్రణాళిక రచిస్తోంది. ఇప్పటికే ప్రధాని మోదీ సహా బీజేపీలోని పలువురు సీనియర్ నేతలు రాజస్థాన్‌లో పర్యటించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ప్రజలకు కోరారు. ఇక, కాంగ్రెస్ నేతలు కూడా రాజస్థాన్‌లో పర్యటిస్తున్నారు. అక్కడ గెలుపే లక్ష్యంగా హస్తం నేతలు ప్లాన్స్ చేస్తున్నారు.

## హైస్పీడ్‌లో కారు బీభత్సం.. సినిమా రేంజ్‌లో టైర్లు ఊడిపోయి..

**హైదరాబాద్:** నగరంలోని రాజేంద్రనగర్ పీవీ ఎక్స్‌ప్రెస్‌వేపై ఓ కారు బీభత్సం సృష్టించింది. అతి వేగంతో ఉన్న కారు సినిమా రేంజ్‌లో డివైడర్‌ను ఢీకొట్టి.. అనంతరం మరో కారును ఢీకొట్టింది. ఈ క్రమంలో కారు రెండు వీల్స్ ఊడిపోయి గాల్లోకి ఎగిరి కిందపడ్డాయి. వివరాల ప్రకారం.. రాజేంద్రనగర్‌లోని పీవీ ఎక్స్‌ప్రెస్‌వేపై కారు బీభత్సం సృష్టించింది. ఆదివారం తెల్లవారుజామున హైస్పీడ్‌లో ఉన్న కారు.. 198వ పిల్లర్ వద్ద డివైడర్‌ను ఢీకొట్టింది. అనంతరం, మరో కారును కూడా సదరు కారు ఢీకొట్టింది. ఈ సందర్భంగా కారు రెండు టైర్లు ఊడిపోయి.. ఒక్కసారిగా గాల్లోకి లేచి కిందకు ఎగిరిపడ్డాయి. ఈ ప్రమాదంలో కారు ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. అయితే, మైనర్లు ఈ కారు నడుపుతున్నట్టు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.



## ఈజిప్టులో ఇజ్రాయెల్ పర్యటకులపై కాల్పులు



ఈజిప్టులోని అలెగ్జాండ్రియా నగరంలో ఇజ్రాయెల్ పర్యాటకుల బృందంపై ఒక పోలీసు అధికారి కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఇద్దరు ఇజ్రాయెలీలు, ఒక ఈజిప్షియన్ మరణించారు. ఇజ్రాయెల్-పాలస్తీనా హమాస్ మధ్య శనివారం ఉదయం నుండి యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. స్థానిక మీడియా నివేదికల ప్రకారం.. అలెగ్జాండ్రియాలోని పాంపీస్ పిల్లర్ సైట్ వద్ద జరిగిన దాడిలో మరొక వ్యక్తి గాయపడ్డాడు. ఆ ప్రాంతాన్ని భద్రతా బలగాలు చుట్టుముట్టాయి. నిందితున్ని అదుపులోకి తీసుకున్నాయి. ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య తీవ్ర యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. పాలస్తీనాకు చెందిన హమాస్ మిలిటెంట్లు శనివారం గాజా స్ట్రిప్ నుంచి ఇజ్రాయెల్‌పైకి వేలాది రాకెట్లు ప్రయోగించారు. ఆ వెంటనే గాజా గుండా భూ, వాయు, సముద్ర మార్గాల్లో పెద్ద సంఖ్యలో చొరబడ్డారు. పండుగ వేళ ఆదమరచిన ఇజ్రాయెలీలపైకి ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. ఎక్కడ పడితే అక్కడ కాల్పులకు, విధ్వంసానికి దిగారు.

## హమాస్ ఉగ్రవాదుల ఆకృత్యాలు.. మహిళను నగ్నంగా ఊరేగించి..




ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధంలో అమానవీయ ఘటన వెలుగులోకి వచ్చింది. ఇజ్రాయెల్ వీధుల్లో హమాస్ మిలిటెంట్లు ఓ మహిళా మృతదేహాన్ని నగ్నంగా ఊరేగిస్తున్న ఆందోళనకరమైన దృశ్యాలు బయటకొచ్చాయి. అయితే.. ఈ వీడియోలో కనిపిస్తున్నది జర్మనీ పౌరురాలైన తన సోదరి అని ఓ మహిళ ధృవీకరించింది. సోషల్ మీడియాలో కనిపించిన వీడియోల దృశ్యాల ప్రకారం కొంతమంది హమాస్ మిలిటెంట్లు ఓ మహిళా మృతదేహాన్ని నగ్నంగా ఊరేగించారు. ఆ వాహనాన్ని చుట్టుముట్టి కేకలు వేస్తూ రాక్షసానందాన్ని పొందుతున్న దృశ్యాలు బయటకొచ్చాయి. మొదట ఆ మహిళా మృతదేహం ఒక మహిళా ఇజ్రాయెల్ సైనికురాలికి చెందినదని హమాస్ పేర్కొంది. అయితే, వీడియోలో కనిపించిన మహిళ తన సోదరి, జర్మన్ పౌరురాలు అని ట్విట్టర్ వేదికగా ఓ మహిళ నివేదించినట్లు న్యూయార్క్ పోస్టు తెలిపింది. ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య తీవ్ర యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. పాలస్తీనాకు చెందిన హమాస్ మిలిటెంట్లు శనివారం గాజా స్ట్రిప్ నుంచి ఇజ్రాయెల్‌పైకి వేలాది రాకెట్లు ప్రయోగించారు. ఆ వెంటనే గాజా గుండా భూ, వాయు, సముద్ర మార్గాల్లో పెద్ద సంఖ్యలో చొరబడ్డారు. పండుగ వేళ ఆదమరచిన ఇజ్రాయెలీలపైకి ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. ఎక్కడ పడితే అక్కడ కాల్పులకు, విధ్వంసానికి దిగారు.

## అఫ్గాన్ భూకంప విలయం..



**కాబూల్:** ఆఫ్గానిస్థాన్‌లో భూకంపం విధ్వంసం సృష్టించింది. భూకంప తీవ్రతకు భారీ స్థాయిలో ప్రాణనష్టం సంభవించింది. ఇప్పటివరకు దాదాపు 2000 మంది ప్రాణాలు కోల్పోయారు. గత రెండు దశాబ్దాల్లో ఇంతస్థాయిలో భూకంపం ఎప్పుడూ సంభవించలేదని అధికారులు తెలిపారు. వేలాది ఇళ్లు నేలకూలాయి. వందలాది మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. మరణాల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. అఫ్గాన్-ఇరాన్ సరిహద్దులకు సమీపంలోని హీరట్ పరిసరాల్లో శనివారం మధ్యాహ్నం కనీసం ఏడుసార్లు భూమి కంపించినట్లు అమెరికా జియోలాజికల్ సర్వే(యూఎస్‌జీఎస్) పేర్కొంది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.3గా నమోదైందని పేర్కొంది. భూకంప ధాటికి ఆరు గ్రామాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దాదాపు 400కు పైగా ఇళ్లు నేలకూలాయి. వేలాది ఇళ్లు దెబ్బతిన్నాయి. గత ఏడాది తూర్పు ఆఫ్గానిస్థాన్‌లో భయంకరమైన భూకంపం సంభవించింది. కొండప్రాంతాల్లో గ్రామాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ భూకంపంలో దాదాపు 1000 నుంచి 1500 మంది ప్రాణాలు కోల్పోయారు.

## మనిషి అవసరం లేకుండానే..



**హైదరాబాద్:** నగరంలోని మొదటిసారిగా 'మనుషుల అవసరం లేకుండానే కృత్రిమ మేధస్సు (ఏఐ-ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్)తో పనిచేసే' టీ%--%ఏటీఏంను ఎల్బీనగర్ ఎల్‌పీటీ మార్కెట్ వేదికగా ప్రారంభించారు. నగరానికి చెందిన జెమ్ ఓపెన్‌క్యూబ్ సంస్థ ఆధ్వర్యంలో వెండింగ్ టెక్నాలజీలో నూతన ఒరవడితో రూపొందించిన ఈ టీ%--%ఏటీఏంను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమానికి టీఎస్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ వేద రజిని హాజరై, వినూత్నంగా తయారు చేసిన ఈ సాంకేతికతను అభినందించారు. ఈ సందర్భంగా జెమ్ ఓపెన్‌క్యూబ్ సీఈఓ పి.వినోద్ కుమార్ మాట్లాడుతూ, నగరంలోని ప్రతి మూలలో డబ్ల్యూటీసీ మెషీన్‌లను విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కోసం కేవలం లక్షా 67 వేల రూపాయలకే లభ్యమయ్యే కాఫీ, లెమన్ టీ, బాదం పాలు, బిస్కెట్‌లతో సహా మంచి నీటి బాటిల్‌లను అందించే 'డిజిటల్ చాయ్' లేదా 'చాయ్ ఏటీఎం' గా పిలువబడే ఈ యంత్రాన్ని మార్కెట్‌లోకి విడుదల చేశామన్నారు. జెమ్ ఓపెన్‌క్యూబ్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకటేష్ యాదవ్, ప్రకాష్ వేలుపుల, త్రిలోచన్ దువా, తారక రంగ రెడ్డి, వెకంట్రామిరెడ్డి, శ్యామ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

అగ్నిధార



# బీఆర్ఎస్‌లో మళ్లీ ట్విస్ట్.. ఎమ్మెల్యే రాజయ్య షాకింగ్ కామెంట్స్

**జనగామ:** తెలంగాణలో అసెంబ్లీ వేళ అధికార బీఆర్ఎస్ పార్టీలో అసంతృప్తి స్పష్టంగా కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల పోటీలో నిలిచే వారి జాబితాను సీఎం కేసీఆర్ ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో టికెట్ దక్కని సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఆశావాహులు హైకమాండ్‌పై పరోక్షంగా తీవ్ర విమర్శలు చేస్తున్నారు. మరికొందరు ఇప్పటికే పార్టీని వీడుతూ హైకమాండ్ తీరుపై విరుచుకుపడుతున్నారు. బీఆర్ఎస్‌ను ఓడిస్తామని వార్నింగ్ ఇస్తున్నారు. తాజాగా బీఆర్ఎస్ పార్టీలో ఆసక్తికర పరిమాణం చోటుచేసుకుంది. స్టేషన్ ఘనపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య.. మరోసారి సంచలన కామెంట్స్ చేసి వార్తల్లో నిలిచారు. తాజాగా ఎమ్మెల్యే రాజయ్య కేశవనగర్‌లో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులు చూస్తుంటే నేను నియోజకవర్గానికి రావాల్సిన అవకాశం లేదు.




నియోజకవర్గంలో కష్టమైన పరిస్థితులు నడుస్తున్నాయి. ఇదే సమయంలో స్థానిక నేతలపై కూడా తీవ్ర విమర్శలు గుప్పించారు. నియోజకవర్గంలో డప్పులు కొట్టాలన్నా, ఫ్లెక్సీలు కట్టాలన్నా భయపడుతున్నారు. కోలాటమాడాలన్నా భయంతో వణికిపోతున్నారు. ఇలా ఎందుకు ఇంత అభద్రతాభావంతో ఉన్నారో అర్థం కావట్లేదు. వచ్చే ఏడాది జనవరి 17వ తేదీ వరకు నేను ఎమ్మెల్యేగా ఉంటాను. అప్పటి వరకు స్టేషన్ ఘనపూర్‌కు నేను సుప్రీం' అంటూ కామెంట్స్ చేశారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. ఇదిలా ఉండగా, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం టికెట్‌ను కడియం శ్రీహరికి హైకమాండ్ కేటాయించిన విషయం తెలిసిందే. దీంతో, కడియం, రాజయ్య మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ క్రమంలో వీరితో మంత్రి కేటీఆర్.. ప్రగతిభవన్‌లో సమావేశమయ్యారు. రాజయ్యకు కీలక బాధ్యతలు అప్పగిస్తామని రాజయ్యకు కేటీఆర్ హామీ ఇచ్చారు. దీంతో, మెత్తబడట్టే కనిపించిన రాజయ్య.. వెంటనే కడియంకే తన మద్దతు అని ప్రకటించారు. అనంతరం, వీలు చిక్కనప్పుడల్లా ఇలా కడియంను పరోక్షంగా టార్గెట్ చేస్తూ ఉన్నారు.

# ఆ 30 సీట్లలో తీవ్ర పోటీ



-మొదటి పేజి తరువాయి

ధర్నాలో కురువ విజయ్, మానవతారాయ్, కేతురి వెంకటేష్ , పున్న కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థుల పోటీ ఒకరికి మించి ఉన్న నియోజకవర్గాలు

జనగామ: కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య
తుంగతుర్తి: డాక్టర్ రవి, పిడమర్తి రవి
సత్తుపల్లి: సంభాని చంద్రశేఖర్, మానవతా రాయ్
గద్వాల: సరిత, కురువ విజయ్
మునుగోడు: కృష్ణా రెడ్డి, పున్న కైలాష్ నేత, స్రవంతి రెడ్డి
రామగుండం: హర్కార వేణుగోపాల్, రాజ్ ఠాకూర్
వనపర్తి: మేఘారెడ్డి, చిన్నారెడ్డి
దేవరకద్ర: కొత్తకోట సిద్దార్థరెడ్డి, జి.మధుసూదన్‌రెడ్డి
హుజూరాబాద్: బల్మూరు వెంకట్, వడితెల ప్రణవ్
సూర్యాపేట: రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, పటేల్ రమేష్‌రెడ్డి
మక్తల్: పర్ణికారెడ్డి, శ్రీహరి ముదిరాజ్
ఖైరతాబాద్: విజయారెడ్డి, రోహిన్‌రెడ్డి
హుస్నాబాద్: పొన్నం ప్రభాకర్, మరో నేత
కరీంనగర్: జైపాల్‌రెడ్డి, పురుమళ్ల శ్రీనివాస్, కె. నరేందర్‌రెడ్డి
చొప్పదండి: మేడిపల్లి సత్యం, సత్తు మల్లేశం
దుబ్బాక: చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, కత్తి కార్తీక
నర్సాపూర్: ఆవుల రాజిరెడ్డి, గాలి అనిల్ కుమార్
స్టేషన్ ఘన్‌పూర్: సింగాపురం ఇందిర, మరో నేత
కొల్లాపూర్: జూపల్లి కృష్ణారావు, డాక్టర్ కేతూరి వెంకటేష్
మహబూబాబాద్: బలరాం నాయక్, మురళీ నాయక్
డోర్నకల్: రామచంద్రనాయక్, నెహ్రూ నాయక్,
వరంగల్ వెస్ట్: నాయిని రాజేందర్‌రెడ్డి, జంగా రాఘవరెడ్డి
పరకాల: కొండా మురళి, ఇనగాల వెంకట్రామిరెడ్డి
జూబ్లీహిల్స్: అజరుద్దీన్, విష్ణు
కూకట్‌పల్లి: సతీష్, మురళి, గొట్టిముక్కల వెంగళ్‌రావు
దేవరకొండ: బాలు నాయక్, ప్రవళిక కిషన్ నాయక్


# ఆ సెగ్మెంట్లపై ప్రత్యేక నిఘా!

-మొదటి పేజి తరువాయి

తెలుస్తోంది. గత ఎన్నికల్లో సైతం ఆ నియోజకవర్గాల్లో అధిక మొత్తంలో ధనం, మద్యం ప్రవాహం జరిగినట్లు గుర్తించిన కేంద్ర ఎన్నికల సంఘం ఈసారి అందుకు తావులేకుండా అడ్డుకట్ట వేయాల్సిందిగా సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో ఉన్న, జీహెచ్ఎంసీ పరిధిలోకొచ్చే సదరు అసెంబ్లీ నియోజకవర్గాలపై ప్రత్యేక నిఘా ఉండనుంది.

ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు సైతం సదరు నియోజకవర్గాల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు సమాచారం. దీంతో సదరు నియోజకవర్గాల్లో డ్రగ్స్, మద్యం,డబ్బు పంపిణీ నిరోధానికి పకడ్బందీ చర్యలు తీసుకోనున్నారు. ఇందులో భాగంగా డ్రగ్స్, లిక్కర్ సరఫరా నియంత్రణకు శివార్లలోని పెద్ద అంబర్‌పేట, ఘట్‌కేసర్ తదితర ప్రాంతాల్లో స్పెషల్ ఆపరేషన్లు నిర్వహించాల్సిందిగా కూడా ఉన్నతాధికారులు సంబంధిత అధికారులకు ఇప్పటికే సూచించారు.

ఐదు లక్షలకు పైగా ఓటర్లున్న నియోజకవర్గాలివీ..




శేరిలింగంపల్లి (6,98,133 మంది ఓటర్లు)
కుత్బుల్లాపూర్ (6,69,361 ఓటర్లు)
ఎల్‌బీనగర్ (5,66,866 ఓటర్లు)
మహేశ్వరం(5,17,316 ఓటర్లు)
రాజేంద్రనగర్ (5,52,455 ఓటర్లు)
మేడ్చల్ (5,95,536 ఓటర్లు)
ఉప్పల్ (5,10,345మంది ఓటర్లు)
మల్కాజిగిరి నియోజకవర్గంలో ఐదు లక్షల కంటే కాస్త తక్కువగా 4,69,078 మంది ఓటర్లున్నారు.

# టీ కాంగ్రెస్ బిగ్ ప్లాన్

-మొదటి పేజి తరువాయి



భారత్ రాష్ట్ర సమితి కసరత్తు పూర్తి చేస్తోంది. ఎన్నికల ప్రచార కార్యక్రమాలపై దృష్టి సారించింది. షెడ్యూల్ విడుదల కావడానికి ఎంతో సమయం లేకపోవడం వల్ల అభివృద్ధి ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను ముమ్మరం చేసింది.

అటు కాంగ్రెస్ భారతీయ జనతా పార్టీ ఈ సమరానికి రెడీ అయ్యాయి. బీఆర్ఎస్ నుంచి వలస వచ్చిన నాయకుల చేరికతో కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగింది. ఇప్పటికే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జూపల్లి కృష్ణారావు మైనంపల్లి హన్మంతరావు, వేముల వీరేశం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ పరిణామాల మధ్య తాజాగా అసెంబ్లీ ఎన్నికల సర్వే నివేదిక ఒకటి వెలుగులోకి వచ్చింది. లోక్‌పోల్ నిర్వహించిన సర్వే అది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజేత ఎవరనేది అంచనా వేసిందా సంస్థ. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా వాటి ఫలితాలను విడుదల చేసింది. ఓ లోక్‌సభ పరిధిలో ఉండే అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏ పార్టీకి ఎన్ని వస్తాయనేది తెలియజేసింది. ఈ రిపోర్ట్ బట్టి చూస్తే- ఈ దఫా తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయంగా కనిపిస్తోంది. కాంగ్రెస్- 61 నుంచి 67 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుంటుందని ఈ సర్వేలో తేలింది. మొత్తంగా కాంగ్రెస్ పార్టీ 41 నుంచి 44 వరకు ఓట్ల శాతాన్ని నమోదు చేసుకుంటుంది ఈ సర్వే నివేదికను బట్టి చూస్తే.

ఈ సర్వే- తెలంగాణ కాంగ్రెస్ నేతల్లో జోష్ పెంచింది. బస్సు యాత్రకు శ్రీకారం చుట్టబోతోంది. తెలంగాణ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించబోతోన్నారు ఆ పార్టీ నాయకులు. దీనికి సంబంధించిన ఏర్పాట్లన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తోన్నారు. దాదాపుగా అన్ని నియోజకవర్గాల్లోనూ పర్యటించేలా రోడ్ మ్యాప్‌ను రూపొందించారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధినేత రేవంత్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లు భట్టి విక్రమార్క సహా దాదాపుగా తెలంగాణ కాంగ్రెస్ అగ్రస్థాయి నాయకులందరూ ఇందులో పాల్గొననున్నారు. బస్సు యాత్ర ద్వారా ప్రతి గ్రామాన్నీ పలకించనున్నారు. ఈ నెల 16వ తేదీన రాహుల్ గాంధీ జెండా ఊపి ఈ బస్సు యాత్రను ప్రారంభించే అవకాశం ఉంది. ఉత్తర తెలంగాణలో జరిగే బస్సు యాత్రలో పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ పాల్గొననున్నారు. ఈ నెల 19, 20, 21వ తేదీల్లో బస్సు యాత్రలో ఆయన పాల్గొనేలా షెడ్యూల్ ఖరారైనట్లు చెబుతున్నారు. అంతకంటే ముందే- అభ్యర్థుల ప్రకటన ఉంటుందని పార్టీ వర్గాలు స్పష్టం చేస్తోన్నాయి. కాగా, రాహుల్ బస్సు యాత్రలో ఇతర కాంగ్రెస్ జాతీయ నేతలు కూడా పాల్గొనే అవకాశమున్నట్టు తెలుస్తోంది. సోనియా గాంధీ, ప్రియాంక గాంధీలను కూడా ఈ బస్సు యాత్రలో పాల్గొనేలా ఒప్పించాలని తెలంగాణ కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఈ నెల 10న హైదరాబాదులో కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో రాహుల్ గాంధీ బస్సు యాత్ర షెడ్యూల్, రూట్ మ్యాప్ పై స్పష్టత రానుంది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని 6 గ్యారెంటీలను ప్రకటించడం తెలిసిందే. కర్ణాటక తరహాలో తెలంగాణలోనూ తమ గ్యారెంటీలు విజయాన్ని అందిస్తాయని కాంగ్రెస్ ధీమాగా ఉంది. అయితే, ఆరు గ్యారెంటీలను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అందుకు రాహుల్ బస్సు యాత్ర తోడ్పడుతుందని తెలంగాణ కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.

# ఉద్యమ నినాదాలను కేసీఆర్ సర్కార్ నిజం చేస్తున్నది

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 8 :** తెలంగాణ ఉద్యమ నినాదాలైన నీళ్లు, నిధులు, నియామకాలను స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో నిజం అవుతున్నాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం జిల్లాలోని ముస్తాబాద్ మండలంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాళేశ్వరం, ఇతర సాగునీటి ప్రాక్టుల నిర్మాణం పూర్తిచేసి కోటి ఎకరాలకు సాగునీరు పూర్తి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని తెలిపారు. దేశానికే ఆదర్శవంతమైన అనేక సంక్షేమ పథకాలు తెలంగాణాలో ప్రవేశ పెడితే ఈ రోజు దేశం మొత్తం తెలంగాణ పథకాలు అనుసరిస్తుందన్నారు. నీళ్లు, నిధులు నినాదాలు ఇప్పటికే నిజమయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటికే వేల సంఖ్యలో



ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయగా, మరిన్ని నియామకాల కోసం నోటిఫికేషన్ లు జారీ చేసిందన్నారు. ఇటీవలే విడుదలైన పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష ఫలితాలలో వేలాది మంది అభ్యర్థులు ఎంపికయ్యారని తెలిపారు. తెలంగాణ రాక ముందు ఎట్ల ఉండే.. తెలంగాణ వచ్చినాక ముస్తాబాద్ ఎట్ల అభివృద్ధి చెందిందో ఆలోచన చేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, రాష్ట్ర పవర్ లూమ్, టెక్స్ టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు,
రైతుబంధు సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, ఎంపీపీ జనగామ శరత్ రావు,జెట్పీటీసీ నర్సయ్య, రైతుబంధు సమితి అధ్యక్షులు గోపాల్ రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పరిగి బరిలో శైలేందర్‌రెడ్డి?

**మాజీ మంత్రి కమతం రాంరెడ్డి కుటుంబం నుంచి..**
**కమతం అడుగుజాడల్లో శైలేందర్‌రెడ్డి!**
**నియోజకవర్గం మొత్తం ఫ్లెక్సీలతో తన పరిచయం..**
**పలు గ్రామాల్లో విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేత!**



**వికారాబాద్:** మాజీ మంత్రి కమతం రాంరెడ్డి కుటుంబం నుంచి ఆయన మనవడు శైలేందర్‌రెడ్డి (కూతురి కొడుకు) పరిగి నియోజకవర్గం బరిలో ఉంటారని సమాచారం. ఇక్కడి నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రి సేవలందించిన కమతం అడుగుజాడల్లో శైలేందర్‌రెడ్డి ముందుకెళ్తున్నారు.
నియోజకవర్గంలో తన తాత చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నారు. నిత్యం జనం మధ్యలో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శైలేందర్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారనే ప్రచారం సాగుతోంది. పండుగలు, ఉత్సవాల నేపథ్యంలో నియోజకవర్గం మొత్తం ఫ్లెక్సీలతో నింపి తన పరిచయాన్ని ప్రజలకు తెలియజేస్తున్నారు. రెండు సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్నారు. నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక సాయం అందజేస్తున్నారు. ఇటీవల నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేశారు. రెండు ప్రధాన పార్టీల నుంచి తాను టికెట్ ఆశిస్తున్నారని సమాచారం. ఏ పార్టీ నుంచైనా అవకాశం వస్తే బరిలో ఉంటానని, టికెట్ రాకపోయినా ప్రజాసేవ చేస్తానని చెబుతున్నారు.

## కొత్తగా గ్యారెంటీలు అని వస్తున్న గారెడి వాళ్ల మాటలు నమ్మొద్దు : మంత్రి నిరంజన్‌రెడ్డి



**వనపర్తి :** రాష్ట్రంలో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో నివసిస్తున్న వనపర్తి వాసులతో కర్మన్‌ఘాట్‌లో ఉన్న అనంతరెడ్డి గార్డెన్స్‌లో ఆదివారం మంత్రి నిరంజన్‌రెడ్డి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సస్యశ్యామలంగా మారనున్నదన్నారు. వనపర్తిలోని ప్రతి ఎకరాకూ సాగునీరందుతున్నదని వివరించారు. సాగునీరు, కళాశాలలు, రోడ్లవిస్తరణ వంటి పలు అభివృద్ధి పనులతో వనపర్తి రూపురేఖలు మారిపోయాయన్నారు. గతంలో గ్రామాల్లో తాళాలు వేసిన ఇండ్లు కనిపించేవని.. నేడు ప్రతి ఇంటి ముందు ముగ్గులు దర్శనమిస్తున్నాయన్నారు. అంటే వలసలు వాపస్ వచ్చాయన్నారు. ఉన్నత చదువులకు పట్టణం పోవాల్సిన పరిస్థితి లేకుండా స్థానికంగానే మెడికల్, నర్సింగ్, ఇంజినీరింగ్, వ్యవసాయ, మత్స్య కళాశాలలను ఏర్పాటు చేసుకున్నామన్నామన్నారు. నూతనంగా నిర్మించేబోయే ఐటీ టవర్ వనపర్తికి మరో ఐకాన్‌గా నిలవనున్నదన్నారు. ఎన్నికల వేళ గ్రామాల్లోకి వచ్చే మోసపూరిత నాయకులకు బుద్ధి చెప్పాలని సూచించారు. కొత్తగా గ్యారెంటీ లంటూ నాయకులు వస్తున్నారని.. వారి మాటలు నమ్మొద్దనానరు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, బీఆర్ఎస్ శిక్షణా తరగతుల కన్వీనర్ పురుషోత్తంరెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే నట్టేట మునిగినట్లే

-మొదటి పేజి తరువాయి



ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ దుష్ట పరిపాలనతో తెలంగాణ ప్రజలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు. జనాలకి ఇచ్చేది లేదు అని అన్నారు. అలాంటి వాళ్లను నమ్ముకుంటే నట్టేట మునిగినట్లే నని చెప్పారు.

**రాజేందర్‌కు తగిన గుర్తింపు**

బీఆర్ఎస్‌లో చేరిన బొమ్మన బోయిన రాజేందర్‌కు త్వరలోనే తగిన గుర్తింపు, గౌరవం దక్కేలా చూసే బాధ్యత నాదని మంత్రి ఎర్రబెల్లి హామీ ఇచ్చారు. ప్రజల్లో మంచి పేరు సంపాదించుకొని ప్రజాసేవకే అంకితమైన రాజేందర్‌ను కడుపులో పెట్టుకునే బాధ్యత నాదేనని మంత్రి తెలిపారు. అనంతరం తొర్రూరులోని అయ్యప్ప గుడికి బొమ్మనబోయిన రాజేందర్ యాదవ్ అందించిన 15 లక్షల రూపాయల చెక్కును మంత్రి తన చేతుల మీదుగా సంబంధిత దేవాలయ ట్రస్టుకు అందజేశారు. అలాగే మంత్రి సైతం10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గంగమ్మ గుడి దేవాలయ నిర్మాణానికి మంత్రి మరో 10 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

**ఇప్పటివరకు దళితులను ఆదుకున్నది సీఎం కేసీఆర్ మాత్రమే**

ఇప్పటివరకు దళితులను అన్ని విధాల ఆదుకున్నది సీఎం కేసీఆర్ మాత్రమే నని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం జిల్లాలోని తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో 33 మంది ఎస్సీ లబ్ధిదారులకు 75 గజాల స్థలాల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ..75 ఏళ్ల భారత స్వాతంత్రంలో కాంగ్రెస్,బీజేపీ పార్టీలు దళితులను అన్ని రకాల మోసం చేశాయన్నారు. కానీ, వారిని ఆదుకున్నది సీఎం కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. దళితులకు దళిత బంధుతో పథకం అలమలు చేయడంతో వారి సామాజిక స్థితిగతులు మార్పు చెందాయన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తున్నది కేవలం మన తెలంగాణ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతికి స్తున్న సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించి అధికారంలోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్దిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ఆర్టీసీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ముత్తిరెడ్డి

**టీఎస్ఆర్టీసీకి కొత్త చైర్మన్**
**ఇప్పటివరకు ఆర్టీసీ చైర్మన్ గా వ్యవహరించిన బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి**
**ఇవాళ బస్ భవన్ లో పదవీ స్వీకార కార్యక్రమం**
**రెండేళ్ల పాటు ఆర్టీసీ చైర్మన్ గా కొనసాగనున్న ముత్తిరెడ్డి**

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) చైర్మన్ గా నేడు బాధ్యతలు చేపట్టారు. హైదరాబాదులోని బస్ భవన్ లో జరిగిన ఓ కార్యక్రమంలో లాంఛనంగా తన ఛాంబర్ లో ఆసీనులయ్యారు. టీఎస్ఆర్టీసీ చైర్మన్ గా ముత్తిరెడ్డి రెండేళ్ల పాటు కొనసాగనున్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండగా, ఇటీవల ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో ముత్తిరెడ్డికి స్థానం లభించకపోవడం తెలిసిందే. కాగా, ముత్తిరెడ్డికి ముందు టీఎస్ఆర్టీసీ చైర్మన్ గా బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి వ్యవహరించారు. ఆయన పదవీకాలం ముగిసింది. ముత్తిరెడ్డి పదవీ స్వీకార కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్, ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## కెనడా జగడం!

కెనడాతో మన సంబంధాలు అంత చక్కగా ఏమీ లేవన్నది మొన్నటి జీ20 సదస్సులోనే స్పష్టమైంది. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో దేశాధినేతల విందుకు హాజరుకాకపోవడం, మనం ఇస్తామన్న విమానాన్ని కాదని, మరో విమానం వచ్చేవరకూ వేచివుండటం, ఆయనతో నరేంద్రమోదీ అంటీముట్టనట్టుగా ఉండటం వంటి దృశ్యాలు అనేకం చూశాం. ఇప్పుడు కెనడా ప్రధాని తమ చట్టసభలో, ఆచితూచి మాట్లాడుతున్నట్టు కనిపిస్తూనే ఓ ఖలిస్థానీ వేర్పాటువాద నాయకుడి హత్యవెనుక భారతదేశం హస్తం ఉన్నదంటూ ప్రకటించారు. ఈ ప్రకటనతో పాటుగానే, భారత గూఢచర్య సంస్థ రీసెర్చ్ అండ్ ఎనాలిసిస్ వింగ్ (రా) తరఫున పనిచేస్తున్నాడన్న ఆరోపణతో ఒక దౌత్య అధికారిని బహిష్కరించడం, అందుకు ప్రతిగా మనదేశం కెనడా రాయబారిపై వేటువేయడం జరిగిపోయాయి. ట్రూడో ఆరోపణను భారతదేశం తీవ్రంగా ఖండించింది. ఖలిస్తానీ ఉగ్రవాదులకు, తీవ్రవాదులకు ఆశ్రయం ఇస్తూ, భారతదేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతలను దెబ్బతీసే వారి చర్యలను ఏమాత్రం నిలువరించకపోగా, కెనడా నేతలు వారికి బహిరంగంగానే మద్దతు పలుకుతున్న వాతావరణాన్ని కప్పిపుచ్చేందుకు ఇటువంటి నిరాధారమైన ఆరోపణలతో ఒక కుటిల ప్రయత్నం జరుగుతోందని భారత్ దీటుగా సమాధానం ఇచ్చింది. మనకు గిట్టని, మనమంటే గిట్టని దేశాలనుంచి ఇటువంటి సమస్య ఎదురైతే వేరే విషయం. కానీ, కెనడా సంపన్నదేశాల కూటమి జీ7లోనూ, అతిపెద్ద పాశ్చాత్యదేశాల కూటమి నాటోలోనూ సభ్యదేశం. ఇరుదేశాల ద్వైపాక్షిక వాణిజ్యం కూడా చక్కగా ఉంది. అన్నింటికీ మించి, మూడున్నరలక్షలమంది భారతీయ విద్యార్థులు అక్కడ చదువుకుంటున్నారు. ఉద్యోగాల విషయంలోనూ ఇటీవల ఆ దేశం మనకు కొంతమేరకు తలుపులు తెరిచింది. ఎంతో సాన్నిహిత్యం ఉన్న స్థితిలో, ట్రూడో ఆరోపణ ప్రభావం ఎటు దారితీస్తుందో అన్న భయాందోళనలు సహజం. అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా ఇత్యాది దేశాలు ట్రూడో ప్రకటనను ఆందోళనకరమైన విషయంగా అభివర్ణించాయి. తమ దేశం నడిబొడ్డున తమ పౌరుడిని భారతదేశ ఏజెంట్లు హత్య చేశారని నిండుసభలో ప్రకటించిన ట్రూడో నిర్దిష్టమైన ఆధారమేదీ చూపకుండా ఒక ప్రజాస్వామ్యదేశంపై ఆరోపణ చేయడం ఆశ్చర్యకరం. ఖలీస్తానీ వేర్పాటువాద నాయకుడు, వాంకూవర్ గురుద్వారా నిర్వాహకుడు అయిన హర్దీప్‌సింగ్ నిజ్జర్‌ను భారతదేశం తీవ్రవాదిగా ప్రకటించి చాలా ఏళ్ళయింది. అతడి అప్పగింతకు సంబంధించిన ప్రయత్నాలు విశేషంగా జరుగుతున్నట్టు లేదు కానీ, గురుద్వారా నిర్వహణ ద్వారా సమకూరిన నిధులతో పంజాబ్‌లో తీవ్రవాదాన్ని రెచ్చగొట్టేందుకు అతడు కృషిచేస్తున్నాడన్న అనుమానాలైతే భారత ప్రభుత్వానికి ఉన్నాయి. పైగా, 2021లో జస్టిన్ ట్రూడోకు ప్రభుత్వం ఏర్పాటుకు సొంతబలం చాలక ఖలిస్తానీ మద్దతుదారుడైన జగ్మీత్ సింగ్ ధలీవాల్ (జిమ్మీ) నేతృత్వంలోని ఎన్డీపీ మద్దతు తీసుకోవడంతో, వీరి విషయంలో ట్రూడో మెతకగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, తన గురుద్వారా ముందు వ్యాన్‌లో ఉన్న నిజ్జర్‌ను ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు కాల్చిచంపిన ఘటన కెనడాలోనే కాక, ఖలిస్తానీ సానుభూతిపరులున్న ఇతరదేశాల్లోనూ సంచలనం రేపింది. నిరసనల పేరిట భారత దౌత్యకార్యాలయాల నుంచి ఆలయాల వరకూ అన్నిటిపైనా దాడులు జరగడం తెలిసిందే. ఈ హత్య వెనుక భారతదేశం ఉన్నదని అప్పట్లోనే వీరంతా ప్రకటించారు. నలభైఐదురోజుల వ్యవధిలో విదేశాల్లో ఉంటున్న ముగ్గురు ప్రముఖ ఖలిస్తానీ నాయకులు మరణించడం వెనుక కుట్ర ఉన్నదని వారి అనుమానం. ఈ హత్యకు నాలుగురోజుల ముందు ఖలిస్థాన్ లిబరేషన్ ఫోర్స్ అధినేత అవతార్ సింగ్ ఖండా బ్రిటన్‌లోని ఒక ఆస్పత్రిలో మరణించారు. ఇది కాన్సర్ మరణమని బ్రిటన్ పోలీసులు ధ్రువీకరించినా, మద్దతుదారులు మాత్రం విషం పెట్టి చంపారని నమ్ముతున్నారు. ఇక, భారతదేశం తీవ్రవాదిగా ప్రకటించిన ఖలిస్థాన్ కమాండో ఫోర్స్ అధినేత పరమ్‌జిత్ సింగ్ పంజ్వార్ పాకిస్థాన్‌లోని లాహోర్ నడివీధిలో మే 6న హత్యకు గురయ్యారు. దీనికితోడు, దేశీయ మీడియా సంస్థలు కొన్ని ఖలిస్థాన్ వేర్పాటువాదాన్ని మొగ్గలోనే తుంచివేయడానికి మన పాలకులు సాహసోపేతమైన చర్యలు తీసుకుంటున్నారంటూ వీటిని ఉదహరించడం విచిత్రం. నిజ్జర్ మృతి విషయంలో కేవలం ఆరోపణలుగా ఉన్నవాటినే ట్రూడో ఇప్పుడు ధ్రువీకరించే ప్రయత్నం చేస్తున్నారు. నిజం నిగ్గుతేలడం మాట అటుంచితే, వివాదం మరింత ముదిరి, విస్తరించకుండా పరస్పర సహకారంతో, సయోధ్యతో వ్యవహరించడం ఉభయదేశాల ప్రయోజనాలకు ముఖ్యం.

# పాతతరం మహా నటుడు సిఎస్ఆర్

సి.ఎస్.ఆర్ గా సుపరిచితులై, సి.ఎస్.ఆర్ అంజనేయులు అని పిలువబడే చిలకాలపుడి సీతా రామ అంజనేయులు ఒక ప్రసిద్ధ పాత తరం తెలుగు థియేటర్ రంగస్థల, సినిమాల నటుడు. రంగస్థల నాటక రచనలు మరియు పౌరాణిక పాత్రలను పోషించడం ద్వారా ఆయన బాగా పేరు పొందిన ఆ నాటి ప్రసిద్ధ కళాకారులలో ఒకడు. అనేక రంగస్థల నాటకాల్లో నటించాడు మరియు 175 కి పైగా సినిమాల్లో ప్రధాన పాత్రలు మరియు పౌరాణిక పాత్రలను పోషించాడు. ఆయన ఆనాటి ప్రధాన నటులలో ఒకరు. ఎన్.టి.ఆర్ మరియు ఎ.ఎన్.ఆర్ వంటి నటుల ప్రవేశానికి ముందు, 1930 ల చివరలో అంజనేయులు ఒక ప్రధాన నటుడు. సి.ఎస్.ఆర్ గా ప్రసిద్ధి చెందిన చిలకాలపుడి సీతారామ అంజనేయులు (11 జూలై 1907 – 8 అక్టోబర్ 1963) 1907 జూలై 11 న ఆంధ్రప్రదేశ్‌లోని మచిలిపట్నం సమీపంలోని చిలకాలపుడి వద్ద తెలుగు ఆయన బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. తండ్రి లక్ష్మీ నరసింహ మూర్తి రెవెన్యూ విభాగంలో పని చేసేవాడు. గుంటూరు జిల్లా పొన్నూరులో పాఠశాల చివరి అధ్యయనాల తరువాత, ఆయన కొంతకాలం సహకార పర్య వేక్షకుడిగా పనిచేశాడు. తదుపరి చదువులకు బదులుగా, నాటక రంగంలోకి ప్రవేశించడానికి ఎంచు కున్నాడు.

బాల్యం నుండే నాటకం పట్ల ఆయనకు ఆసక్తి మెండుగా ఉండేది. చాలా తక్కువ వ్యవధిలో, నటన మరియు నాటక రంగంలో అగణిత ఖ్యాతిని పొందాడు. పాడటం ఆయనకు దేవుడిచ్చిన వరం. కవితలు చాలా బాగా రాసే వాడు. తక్కువ సమయంలో, ఆయన స్థానం నరసింహారావు , డివి సుబ్బారావు , పారుపల్లి, తదితరులతో పోల్చదగిన స్థితికి చేరుకున్నాడు. ఆయన పనిచేసిన చాలా సినిమాలు తెలుగులో ఉన్నాయి, "భక్త కుచేల" వంటి కొన్ని సినిమాలు మలయాళం లేదా ఇతర భాషలలో ఉన్నాయి. ఆయన 1932 లో "రామ పాదుకా పట్టాభిషేకం" చిత్రంతో సినీ పరిశ్రమ లోకి ప్రవేశించాడు. ఆయన శ్రీ కృష్ణ తులాభారం లో కృష్ణునిగా, రామదాసులో భక్త రామదాసుగా, మరియు తుకారంలో భక్త తుకారంగా గుర్తింపు పొందాడు. ఆయన సహజ గాయకుడు, ముఖ్యంగా కవితలలో దిట్ట. అంటరాని తనంపై పతిత



పావనా అనే నాటకానికి ఆయన దర్శకత్వం వహించాడు. తన తుకారాం నాటకాన్ని ఆడటం ద్వారా విరాళాల ద్వారా సేకరించిన 10,000 రూపాయల డబ్బును సుభాస్ చంద్రబోస్ యొక్క భారత జాతీయ సైన్యానికి అంద జేశాడు. ఆయనకు ఇద్దరు చెల్లెళ్ళు మరియు ఇద్దరు తమ్ముళ్ళు ఉండగా, ఒక సోదరుడు, నాగేశ్వర రావు సహా సినిమాలకు అసిస్టెంట్ దర్శకుడు (సువర్ణ సుందరి, గుణ సుందరి, మాయా బజార్) మరో సోదరుడు సి. వెంకట రత్నం (సివి రత్నం అని పిలుస్తారు) భరణి పిక్చర్స్ మరియు స్టూడియోస్‌తో ఉన్నారు. నటి భానుమతి రామకృష్ణ నిర్మించిన అన్ని చిత్రాలకు ప్రొడక్షన్ మేనేజర్‌గా ఉన్నారు. 1932 రామ పాదుకా పట్టాభిషేకం, 1936 ద్రౌపది వస్త్రపారాణం, 1938 తుక్కారాం, 1939 జయప్రద, 1941 తల్లి ప్రేమ, కృష్ణ మాయ, 1942 సుమతి, 1945మాయాలోకం, 1947 రత్నమాల , 1949 జీవితం, 1950 పరమా నందయ్య శిష్యుల కథ, 1951 పాతాళ భైరవి, 1952 పెళ్ళి చేసి చూడు, 1953 చండి రాణి, దేవదాసు, 1954 కన్యాదానం, చక్రపాణి, 1955 కన్యాశుల్కం రామప్ప పంతులు, రోజులు మారాయి, జమీందార్, 1956 భలే రాముడు, చిరం జీవులు, 1957 భాగ్య రేఖ, మాయా బజార్, సువర్ణ సుందరి, 1958 అప్పు చేసి పప్పు కూడు, రామదాసు, 1959 ఇల్లరికం, 1960 అన్నపూర్ణ, మహా కవి కాళిదాసు, 1961 జగదేక వీరుని కథ, భక్త కుచేల, కుచేలన్ మలయాళ సినిమా, 1962 చిట్టి తమ్ముడు, అనార్కలి, 1964 బొబ్బిలి యుద్ధం, చిత్రాలలో ప్రద ర్శిత విభిన్న పాత్రల పోషణలో లీనమై, చేసిన కృషికి ప్రశంసా పాత్రుడు అయినాడు.

ఆయన పరిశ్రమలో మూడు దశాబ్దాలు పని చేశాడు. శ్రీకృష్ణ, రామదాసు, సారంగాధర, భవని శంకర, తుకారాం, సత్య వంత వంటి పౌరాణిక మరియు చారిత్రక పాత్రలను పోషించి, నటనా కౌశలాన్ని ప్రదర్శించారు. 1937 లో సూపర్ హిట్ అయిన భక్త రామదాసులో ఆయన నటన ప్రశంసలు అందుకుంది. 1950 వ దశకంలో, సి ఎస్ ఆర్ "పాతాళ భైరవి" చిత్ర రాజంలో లో ఉజ్జయిని రాజుగా కనిపించాడు. ఈ చిత్రం బ్లాక్ బస్టర్. భారత దేశపు మొదటి అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో పాథాల భైరవిని ప్రదర్శించారు. దర్శకుడు పి పుల్లయ్య మొదటి విజయ వంతమైన చిత్రాల్లో ఒకటిగా 1953 చిత్రం దేవదాసులో, భార్యగా మహానటి సావిత్రితో కలిసి వితంతు ముసలి భర్తగా జమీందార్ పాత్రను పోషించాడు. శకుని పాత్రలో మహాభారతం, మాయా బజార్ లో న భూతో న భవిష్యతిగా నటించాడు. పాతాళ భైరవి మొదటి అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ప్రదర్శించారు. ఆయన చిత్రం "చిట్టి తమ్ముడు" 1962 లో అతని కళ్ళ ముందు విడుదలైన చివరి చిత్రం, కానీ "బొబ్బిల్లి యుద్ధం" అతని చివరి చిత్రం, ఆయన మరణం తరువాత 1964 లో విడుదలైంది. సిఎస్ఆర్ అక్టోబర్ 8, 1963 న 56 సంవత్సరాల వయస్సులో మరణించాడు, పరిశ్రమపై తన ముద్రలను శాశ్వతంగా వదిలి వెళ్ళాడు.

# పౌరహక్కుల మేధావి బాల గోపాల్

పౌరహక్కుల ఉద్యమానికి అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిపెట్టిన ఘనత బాలగోపాల్ కే దక్కుతుంది. బాలగోపాల్ ఒక మధ్యతరగతి తెలుగు బ్రాహ్మణ దంపతుల ఎనిమిది మంది పిల్లలలో ఐదవ సంతానం- కందాళ్ళ పార్థనాథ శర్మ మరియు రాళ్ళపల్లి నాగమణి దంపతులకు బాలగోపాల్ 1952, జూన్ 10న బళ్ళారి, కర్ణాటకలో జన్మించాడు. ఆయన సోదరులలో ఒకరైన అనంత భారత సైన్యంలో డాక్టర్. మాతామహుడు: ప్రముఖ సాహితీవేత్త రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ. ఈటీవీ2లో చాలాకాలం తెలుగు వెలుగు కార్యక్రమానికి నిర్వాహకురాలు గా ఉన్న మృణాళిని సోదరి. ఒకటి నుంచి డిగ్రీ వరకు తిరుపతిలో ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ పూర్తి, వరంగల్ లోని ఆర్ఈసీ నుంచి గణితంలో పీహెచ్‌డీ, 1980లో కాకతీయ విశ్వ విద్యాలయంలో గణిత అధ్యాకుడిగా ఉద్యోగంలో చేరిక, 1985లో ఉద్యోగానికి రాజీనామా, అప్పటి నుంచి హక్కుల ఉద్యమానికే పూర్తిగా అంకితం అయ్యారు. మూడు దశాబ్దాలుగా అవిశ్రాంత కృషి సలిపిన ప్రముఖ హక్కుల నేత, న్యాయవాది, హేతువాది మేధావి. హైదరాబాద్ లోని గుడిమల్కాపూర్ ప్రియా కాలనీలో నివసించాడు. ఆయన భార్య వసంత లక్ష్మి ఆంధ్రజ్యోతిలో పాత్రికేయురాలు. వారికి ప్రభాత అనే కుమారుడు కలిగాడు. మానవతా విలువల కోసం పోరు సల్పుతు, ఆదివాసీ ఉద్యమం నుంచి విప్లవోద్యమం వరకు, పౌరహక్కుల ఉద్యమం నుంచి మానవ హక్కులు ఉద్యమం వరకు, కూలీ పోరాటం నుంచి భూపోరాటం వరకు అన్నిరకాల ఉద్యమాలతో పెనవేసుకు పోయిన నాయకు డాయన. ఎక్కడ అన్యాయం, వివక్ష, అణిచివేత, అసమానతలు కనిపించినా నిష్కర్షగా, నిక్కచ్చిగా, నిర్భయంగా పోరాడారు. ఈ క్రమంలో వచ్చిన బెదిరింపుల్ని ఏనాడూ లెక్కచేయలేదు. ఆయనపై ఎన్నోసార్లు భౌతిక దాడులు జరిగినా రెట్టించిన ఉత్సాహంతో పనిచేశాడు. బూటకపు ఎన్‌కౌంటర్లను వెలుగు లోకి తేవడంతో పోలీసులు ఆయనపై నక్సలైట్‌గా ముద్ర వేశారు. కొత్తగూడెంలో ఓసారి ఆయనపై దాడికి పాల్పడిన పోలీసులు చనిపోయాడని భావించి, మురికి కాల్వలో పడేసి వెళ్లగా పీడీఎస్‌యూ కార్యకర్తలు ఆయన్ను కాపాడారు. ఆయన మానవ హక్కుల ఉద్యమంతో పూర్తిగా సంబంధం కలిగి ఉన్న తరువాత చాలా కాలం తరువాత న్యాయవాదిగా మారడానికి ఎంచు కున్నాడు. బాలగోపాల్ 1983 మరియు 1997 మధ్య ఆంధ్రప్రదేశ్ సివిల్ లిబర్టీస్ కమిటీ (ఎపిసిఎల్సి) ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు. ఎపిసిఎల్‌సి లో అభిప్రాయ భేదాల తరువాత,



అతను ఎపిసిఎల్‌సిని వదిలి మానవ హక్కుల ఫోరంను ఏర్పాటు చేశాడు. 26 సంవత్సరాల కాలంలో, అతను ఆంధ్రప్రదేశ్ మరియు ఇతర ప్రాంతాలలో ప్రభుత్వ దళాలు వేలాది మంది చట్టవిరుద్ధ హత్యల కేసులను నమోదు చేశాడు. 1980 ల చివరలో మావోయిస్టులు చేసిన కిడ్నాప్ వరుస సందర్భంగా, అప్రమత్తమైన సంస్థ ప్రజా బంధు ( ?ఫ్రెండ్స్ ఆఫ్ ది పీపుల్ ) ఆయనను అపహరించి, ఇద్దరు పోలీసు అధికారులను నక్సలైట్ కస్టడీ నుండి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పోలీసులతో సంబంధాలున్నాయని అనుమానించిన ఈ సంస్థ, అపహరణకు గురైన పోలీసులను తిరిగి ఇచ్చిన తర్వాతే ఆయనను విడుదల చేసింది. బాలగోపాల్ 90 దశక ప్రారంభం వరకు ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీలో ప్రచురించిన అనేక వ్యాసాలలో మాండలిక మార్క్సిస్ట్ పద్ధతిని అనుసరించాడు. సోవియట్ యూనియన్ పతనంతో తీవ్ర మనస్తాపానికి గురైన బాలగోపాల్ సమాధానాల కోసం మార్క్సిజంలో మానవతావాద సంప్రదాయాలను అన్వేషించడం ప్రారంభించాడు. 90 వ దశకంలో ఆయన వ్యాసాలు ఈ మార్పును ప్రతిబింబిస్తాయి. రాజ్యహింస తోపాటు ప్రైవేటు హింసను ఆయన వ్యతిరేకించాడు. నక్సల్బరీ ఉద్యమానికి ఎంతోమంది కార్యకర్తలను అందించిన ఆయన ఆ తర్వాత క్రమంలో విప్లవపార్టీల వైఖరిని తప్పుబట్టారు. ప్రజలకు చేరువకావడంలో ఎం.ఎల్ పార్టీలు విఫలమయ్యాయని విమర్శించారు. ఆయన రాసిన 'నక్సల్బరీ ఉద్యమం, గమ్యం, గమనం', 'చీకటి కోణం' పుస్తకాలు సంచలనం సృష్టించాయి. మావోయిస్టుల హింస చర్యలపై ఆయన బహిరంగంగా విమర్శించడం నక్సలైట్ల నుండి తీవ్ర విమర్శలను ఆకర్షించింది. పశ్చిమ బెంగాల్‌లోని లాల్ ఘడ్ లో జరిగిన హింసపై ఆయన చేసిన వ్యాఖ్యల తరువాత, మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల కోటేశ్వర్ రావు... బాలగోపాల్‌ను లాల్ గఢ్ నిరోధక ప్రాంతాన్ని సందర్శించి నిజమైన చిత్రాన్ని తెలుసుకోవాలని సవాలు చేశాడు. ఆయన 2008 లో భారతదేశ ప్రణాళికా సంఘం ఏర్పాటు చేసిన తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో అభివృద్ధి సవాళ్ళపై నిపుణుల సమూహంలో సభ్యుడిగా పనిచేశాడు. మానవ హక్కులు అవిభక్త మైనవని ఆయన నమ్మాడు. అతను తన సరళమైన జీవనానికి మరియు ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీలో క్రమం తప్పకుండా కనిపించే విశ్లేషణాత్మక వ్యాసాలకు ప్రసిద్ధి చెందాడు. ఇపిడబ్ల్యులోని అతని కథనాలలో ఇందిరా గాంధీ పాలన, రిజర్వేషన్ల సమస్య, వివిధ ప్రదేశాలలో ఎప్పటికప్పుడు మానవ హక్కుల ఉల్లంఘన, గుజరాత్ అల్లర్లు, ప్రత్యేక ఆర్థిక మండలాలు, భూసేకరణ, ఆంధ్రప్రదేశ్‌లోని షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ, వైయస్ఆర్ ప్రభుత్వం మరియు సిపిఐ-మావోయిస్టుల మధ్య చర్చలు తదితరాలతో ఆయన పాత్ర విడదీయరానిది. రాడికల్ విప్లవం కోసం తాము కృషి చేస్తున్నామని చెప్పుకునే వారి మానవ హక్కుల ఉల్లంఘనను ఆయన తెలుగు వ్యాసం 'చీకటి కోణాలు' లో ప్రత్యక్షంగా ప్రశ్నించారు. మానవ హక్కుల ఫోరం ఏర్పడిన తరువాత, అతను తన కార్య కలాపాలను విస్తరించాడు. జమ్మూ కాశ్మీర్, గుజరాత్, పశ్చిమ బెంగాల్ మరియు ఒరిస్సాలో తీవ్రమైన సామాజిక గందరగోళానికి గురైన ప్రాంతాలను సందర్శించాడు. ఒరిస్సాలో అతని నిజనిర్ధారణ బృందాలు రాయగడ జిల్లాను సందర్శించాయి. ప్రధాన స్రవంతి రాజకీయ పార్టీల పనితీరులో ఉన్న వంచనను ఆయన విశ్లేషించాడు, బహిర్గతం చేశాడు. బాల గోపాల్ దాదాపు ఒక దశాబ్దం క్రితం న్యాయశాస్త్రం అభ్యసించడం ప్రారంభించాడు. పోలీసులు హత్యలను ఎదుర్కోవటానికి సంబంధించిన డజన్ల కొద్దీ కేసులను వాదించాడు. ఎన్‌కౌంటర్లలో పాల్గొన్న పోలీసులపైన హత్యానేరం నమోదు చేయాలని ఆయన గట్టిగా వాదించి విజయం సాధించాడు. ఈ రాష్ట్రంలో ఆయన అడుగుపెట్టని పల్లె లేదు, పట్టణం లేదు. అరణ్యాల నుంచి జనారణ్యాల వరకూ ఎక్కడ ఏ సమస్య తలెత్తినా ఆయన తప్పని సరిగా ఆ ప్రాంతానికి వెళ్లి అధ్యయనం చేసేవాడు. అందుకే మన భౌగోళిక, నైసర్గిక స్థితిగతులపై ఆయనకున్న జ్ఞానం అపారం.ఆయన అక్టోబర్ 8, 2009 రాత్రి హైదరాబాద్ లోని బంజారా హిల్స్ లో గుండెపోటుతో మరణించాడు.

# జర్నలిస్టులకు మార్గదర్శి కేశవ పిళ్ళై

దీవాన్ బహదూర్ పట్టు కేశవ పిళ్ళై (అక్టోబరు 8, 1860 – మార్చి 28, 1933) భారతీయ పాత్రికేయుడు, రాజకీయవేత్త, స్వాతంత్ర్య సమర యోధుడు.పట్టు కేశవపిళ్లే తమిళనాడు లోని ఉత్తర ఆర్కాటు జిల్లాలో వేంకటా చలం, సుబ్బమ్మ దంపతులకు 1860, అక్టోబరు 8వ తేదీన జన్మించాడు. మద్రాసులో ఆయన విద్యాభ్యాసం జరిగింది. ఆయన హిందూ పత్రికలో విలేఖరిగా తన వృత్తిని ఆరంభించాడు. అనంతపురం జిల్లా, గుత్తిలో కరెస్పాండెంటుగా ఆయన 1883లో తన 22వ యేట నియమించ బడ్డాడు. గుత్తిలో స్థిరపడటం వలన పట్టు కేశవ పిళ్లెను ప్రజలు "గుత్తి కేశవపిళ్లై"గా పిలువ సాగారు. 1893, అక్టోబర్ 4వ తేదీన బ్రిటిష్ సైనికుల అత్యాచారం నుండి యిద్దరు హిందూ మహిళలను రక్షించే క్రమంలో, గుత్తిలోని రైలుగేటు కీపర్ గూళిపాలెం హంపన్న ప్రాణాలొడ్డాడు. ఈ సంఘటనలో బ్రిటిష్ సైనికులు హంపన్నను కాల్చి చంపారు. ఆ సంఘటన గురించి గుత్తి కేశవపిళ్లే హిందూ పత్రికకు వార్త పంపగా అది ప్రముఖంగా ప్రచురింప బడింది. ఆ వృత్తాంత మంతా హిందూ పత్రికలో రావడంతో ఇంగ్లీషు వారు ఆంగ్లేయులకు ఏర్పరిచిన ప్రత్యేకమైన ప్రతిపత్తులతో కూడిన కోర్టులో విచారణ జరిపించారు. అప్పట్లో కేశవపిళ్లే గుత్తిలో సెకెండ్ గ్రేడ్ ప్లీడర్‌గా ప్రాక్టీసు చేసేవాడు. ఈ సంఘటన గురించి బ్రిటిష్ సైనికులకు వ్యతిరేకంగా వాదించాడు. అక్కడ ఉన్న జ్యూరీ వారిలో అధికభాగం ఆంగ్లేయులు, మిగిలిన కొందరు వారిపై జీవనము ఆధారపడిన దుబాసీలు. కోర్టులో ఆ స్త్రీలు వ్యభిచారులని, హంపన్న వ్యభిచరింప జేసే వ్యాపారియని వ్యభిచారం విషయంలో డబ్బు ఎక్కువ తక్కువల్లో తమను కొట్టవచ్చాడని, ఆత్మరక్షణార్థం తాము కాల్చామని వాదించారు. వాదనలు నడుస్తూండగానే ఈ కేసుకు వ్యతిరేకంగా హిందూ పత్రికలో చాలా వార్తలు, అభిప్రాయాలు వచ్చాయి. చివరకు ఈ కేసులో వ్యభిచార వ్యవహారంలో తేడా రావడంతోనే ఈ ఘటన జరిగిందని, హంపన్న అమాయకుడేమీ కాదన్న వ్యాఖ్యలు చేస్తూ ఈ నేపథ్యంలో ఆంగ్ల సైనికుల దోషం ఏమీ లేదని తేల్చి, నిర్దోషులుగా విడిచి పెట్టాయి. ఇది జాత్యహంకారానికి ఉదాహరణ అంటూ హిందూ దినపత్రిక తీవ్రంగా ఖండించింది. స్థానికులు వీరుడైన హంపన్నపై ఇటువంటి ఘోరారోపణ చేయడాన్ని సహించలేక ఓ స్మారక చిహ్నం నిర్మించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. దీనికి హిందూ పత్రిక సహకరించి, తమ పత్రిక ద్వారా విరాళాల కోసం ప్రయత్నాలు సాగించింది. గ్రామస్థులు, హిందూ పత్రికవారూ విరాళాలిచ్చిన దాతల సహకారంతో హంపన్న స్మారక చిహ్నాన్ని నిర్మించారు.

# బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం






## ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**అగ్నిధారన్యూస్, సుల్తానాబాద్:** భారత రాష్ట్ర సమితి తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. సుల్తానాబాద్ మండలంలోని కనుకుల, రామునిపల్లి మియాపూర్ గ్రామాలలో ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించి, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించి రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు అన్నారు. గత పాలకుల హయాంలో పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నోచుకోలేదని గత తొమ్మిదేళ్లలో అభివృద్ధి చేసి రాబోయే ఎన్నికల్లో మరోసారి ఓటు వేయాలని అడుగుతున్నామన్నారు. మాయమాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీని నమ్మితే మూడు గంటల కరెంటు మాత్రమే వస్తుందని, బీఆర్ఎస్ కు ఓటు వేస్తే మూడు పంటలు పండుతాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేశారన్నారు. పెద్దపల్లి ప్రజలు దొంగ మాటలు నమ్మే పరిస్థితి లేదని మూడోసారిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యేగా మూడోసారి అవకాశం ఇవ్వాలని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. అధికారం కోసం కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ స్కీములను దొంగ ప్రచారం చేస్తుందని, అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో దమ్ముంటే రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలాజీ రావు, మండల పార్టీ అధ్యక్షులు పురం ప్రేమ్ చందర్ రావుగ్రామ పాలక వర్గాలతో పాటు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కి చేదు అనుభవం

కనుకుల గ్రామంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నిర్వహించిన పాదయాత్రలో భాగంగా గ్రామానికి చెందిన పలువురు మహిళలు ఏండ్లు గడుస్తున్న డబుల్ బెడ్ రూములు రావడంలేదని స్థానిక ఎమ్మెల్యేను అడ్డుకున్నారు. దీంతో ఎమ్మెల్యే చేసేది ఏమీ లేక మహిళలకు నచ్చ చెప్పే ప్రయత్నం చేయగా వారు వినకపోవడంతో చేదు అనుభవం మిగిలింది.

# గోదావరినది దిశ మార్చి కేసీఆర్

**కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో సాగునీరు త్రాగునీరు**

**రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**అగ్నిధారన్యూస్ ,(రామగుండం):** సముద్రంలో కలుస్తున్న నీటిని ఓడిసిపట్టి గోదావరి నది దిశ మార్చిన అపర భగీరథుడు తెలంగాణ జల ప్రధాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. అదివారం సమీకృత మత్స అభివృద్ధి పథకంలో భాగంగా గోదావరినదిలో ఎమ్మెల్యే చెప పిల్లలు వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం లోని పంటపోలాలకు సాగునీరు ప్రజలకు సాగునీరు అందించి గోదావరి నదిని నిండుకుండలగా మార్చి మత్స్యకారులకు జీవనోపాధి కల్పిస్తుంది సిఎం కేసీఆర్ అన్నారు. కులవృత్తిని నమ్మకుని జీవిస్తున్న గంగపుత్రులకు ముదిరాజ్ కులస్తుల జీవితాల్లో వెలుగులు నింపింది సిఎం కేసీఆర్ అన్నారు. 60 ఎళ్లు ఈ ప్రాంతాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంత ప్రజల జీవితాలు నాశనం చేసిందన్నారు. సిఎం కేసీఆర్ నాయకత్వం లో సకల కులస్తులు అందరికి సమాన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రావోవు ఎన్నికల్లో సిఎం కేసీఆర్ కి మద్దతు ఇవ్వాలని రాబోవు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టిని భారి మ్జెజర్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమం లో



రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ కార్పోరేటర్ దాతు శ్రీనివాస్ జిల్లా మత్స్య అధికారి భాస్కర్ నాయక్ ఫిల్డ్ ఆఫీసర్ రవికుమార్ నాయకులు బంగారి రాజయ్య సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ లక్ష్యం ఆరోగ్య తెలంగాణ

**60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదు**

**అభివృద్ధి చూసి ఓర్వలేక ఆరోపణలు**

**రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి**

**రామగుండం లో బి ఆర్ ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించండి**

**రామగుండం శాసనసభ్యులు కొరకండి చందర్**



**అగ్నిధారన్యూస్ ,(రామగుండం):** ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పరిపాలన చేస్తున్నారని రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ అన్నారు. అదివారం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమం ముఖంలో ఆనందం ఉందని అన్నారు. గత పాలనలో గ్రామాలకు లక్ష రూపాయల నిధులు మంజూరు కావాలంటే ఎన్నో ఏళ్లు పట్టిందని తెలంగాణ ప్రభుత్వంలో, ప్రతి గ్రామం కి కోట్లాది రూపాయల నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించి గ్రామాన్ని సుందరంగా తీర్చి దిద్దడం జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ పాలన అంటేనే మోసం దగా అని వారి పాలనలో ప్రజలందరూ అష్టకష్టాలు పడ్డారన్నారు. రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు అనవసరమైన అసత్య ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. మండలంలో అభివృద్ధి జరుగలేదని మాట్లాడుతున్న ప్రతిపక్ష పార్టీలు అంతర్గాం మండలంలో సమ్మక్క సారలమ్మ జాతర సమయంలో కోటి రూపాయల నిధులు వెచ్చించి నూతనంగా సమ్మక్క సారలమ్మ గద్దెలు ప్రతిష్టించమని ప్రతి గ్రామంలో పల్లె ప్రగతి నిధులనుతో సుందరంగా,తీర్చిదిద్దుతున్నమని ఇది అభివృద్ధి కి నిదర్శనమన్నారు.

రామగుండం నియోజకవర్గంలో పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు గోదావరిఖనిలో మెడికల్ కళాశాలను మంజూరు,చేసి ప్రారంభింపచేసన్నారు. మనకోసం ఆలోచన చేసే కేసీఆర్ ప్రభుత్వానికి మనమందరం రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రామగుండంలో టిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం అంతర్గాం మండల ఎంపీపీ దుర్గం విజయ జెడ్ పి టి సి ఆముల నారాయణ నాయకులు కౌశిక హరి సర్పంచ్ తుంగపిండి సతీష్ ధర్మాజీ కృష్ణ ధరణి రాజేష్ బండారి ప్రవీణ్ కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా అంతర్గాం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతి నాయక్ నాయకులు కాంపెల్లి సంతోష్ గీట్ల శంకర్ రెడ్డి బాలస్వామి అంజయ్య సంతోష్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంఘాలకు అండగా సిఎం కేసీఆర్

**చిరు వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా షెడ్లు ఏర్పాటు**

**రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**





**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** స్వశక్తి మహిళలకు మహిళ సంఘాలకు చిరువ్యాపారులకు అండగా సిఎం కేసీఆర్ నిలుస్తున్నరని ఎన్టిపిసి సండే మార్కెట్ లో చిరువ్యాపారులకు ఎలాంటీ ఇబ్బందులు కలగకుండా నూతనంగా షెడ్ల నిర్మాణం చేయించి అందుబాటులోకి తీసుకువచ్చామని రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం ఎన్టిపిసి సండే మార్కెట్ లో నూతనంగా నిర్మాణం చేసిన షెడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అధే విధంగా ఎన్టిపీసిలో మహిళ సంఘ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ

ఎన్టీపిసి సండే మార్కెట్ లో చిరు వ్యాపారాలు చేసుకుని జీవిస్తున్న వారికి వానపడితే ఎక్కవగా ఎండ తీవ్రత పెరిగితే వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని అనారోగ్యాలకు గురి అవుతున్నరని వారి కోసం నిధులను వెచ్చించి నూతనంగా షెడ్ల నిర్మాణం చేశామని చెప్పారు. స్వశక్తి సంఘాలకు ప్రతి డివిజన్కో భవనాల నిర్మాణాలకు కృషి చెస్తున్నమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరి సంక్షేమమే లక్ష్యం గా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ అనిల్ కుమార్ కార్పోరేటర్ కుమ్మరి శ్రీనివాస్ కల్వచర్ల కృష్ణ వేణి భూమయ్య మహిళ సంఘం నాయకురాలు నూనె లత మ్జెహన్ నాయకులు బుర్ర శంకర్ గౌడ్ వంగ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

## వంట వార్పు చేపట్టిన ఆశ వర్కర్లు



**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** ఆమనగల్లు మండల కేంద్రంలో 14 వ రోజు కొనసాగుతున్న నిరవదిక సమ్మెలో భాగంగా కనీస వేతనము అమలు చేయలేని రాష్ట్ర ప్రభుత్వ మొండివైఖరి విధానానికి నిరసనగా వంట వార్పు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ఆశా వర్కర్లము తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా యావత్తు సమాజాన్ని కరోనా బారి నుంచి కాపాడామని కానీ ప్రభుత్వము ఏర్పడి తొమ్మిదేళ్లు గడిచిన ఆశ వర్కర్లకు ఇప్పటికీ ఫిక్స్ వేతనం అమలు చేయలేదని ఆశ వర్కర్లకు ఇప్పుడు ఇస్తున్న పారితోషికాలను 18 వేలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలి , పి ఎఫ్ ఈ ఎస్ ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలి , ప్రజల ఆరోగ్యాల కాపాడుతున్న ఆశా వర్కర్లకు హెల్త్ కార్డులు ఇవ్వాలని 5 లక్షల బీమా సౌకర్యం కల్పించాలి, టిబి లెప్రసీ కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, 2021 జులై నుండి డిసెంబర్ వరకు 6 నెలల పిఆర్సి ఏరియర్స్ వెంటనే చెల్లించాలి, ఆశాలకు పనిభారం తగ్గించి జాబ్ చార్ట్ ను విడుదల చేయాలి, 32 రకాల రిజిస్టర్స్ ను ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలి, ఆశాలకు ప్రసూతి సెలవుల పైన సర్కులర్ వెంటనే జారీ చేయాలని ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వము వెంటనే స్పందించి ఆశా వర్కర్ల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు బీబి, సల్మా, మంజుల, విజయ, వసంత, చంద్రకళ, వరలక్ష్మి, లక్ష్మమ్మ, సుశీల, పార్వతి, రోహిణి, కుమారి, పద్మ, రజిత, ఈశ్వరమ్మ, శమంత, భాగ్యమ్మ, అలివేలు, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**అగ్నిధారన్యూస్ (ఆమనగల్లు):** ఆమనగల్లు పట్టణం గిరిజన బిడ్డల కోసం సమ్మక్క, సారక్క విశ్వవిద్యాలయం ప్రకటించిన సందర్భంగా, భారతీయ జనతా పార్టీ నాయకుడు మాజీ బీసీ కమిషనర్ సభ్యులు తల్లోజు ఆచారి ఆధ్వర్యంలో బీజేపీ సీనియర్ నాయకులు కలిసి భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం, పుష్పాభిషేకం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కండే హరిప్రసాద్, చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మున్సిపల్ కౌన్సిలర్స్, గోరటి నర్సింహా, శ్రీకాంత్ సింగ్, మీడియా ఇంచార్జి రవి రాథోడ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటేనే కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్యే



**అగ్నిధారన్యూస్ (జగిత్యాల )** బీర్పూర్ మండలంలో పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్ .బీర్పూర్ మండల కేంద్రంలో 20 లక్షల నిధులతో నిర్మించనున్న పైప్ లైన్ పనులకు భూమి పూజ చేశారు.అనంతరం మండల విద్యా వనరుల కేంద్ర (ఎం ఆర్ సి) భవనం ప్రారంబించారు. తుంగురు గ్రామంలో తుంగురు నుండి దొంతపూర్ వరకు 1 కోటి 80 లక్షలతో బిటి రోడ్డు పనులకు భూమి పూజ చేశారు.17 లక్షలతో నిర్మించిన తుంగురు గ్రామ కళ్యాణ మండపాన్ని ప్రారంభిస్తారు.25 లక్షలతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవనానికి శంకుస్థాపన చేశారు.కమ్మునూరు 16 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంబించారు.మంగేళ గ్రామంలో 3 లక్షల తో ముదిరాజ్ సంఘం భవనం ప్రారంబించారు. 5 లక్షలతో కళ్యాణ మంటపం నిర్మాణం కోసం భూమిపూజ చేశారు.తాళ్ల ధర్మారం గ్రామంలో 15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో కేడీసీసి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామ్ చందర్ రావు,జిల్లా రైతు బందు సమితి సభ్యులు కోలుముల రమణ,మండల పార్టీ అధ్యక్షులు నారాపాక రమేష్,సర్పంచుల ఫోరం అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు ముక్క శంకర్,వెంకటేష్ యాదవ్,సర్పంచులు శిల్ప రమేష్,శ్రీమతి,శారదా నరేందర్, మరియరాజేశం,వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రావు,ఉప సర్పంచ్ లు హరీష్,వెంకటేష్,అంజన్న,రమేష్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శీలం రమేష్,ఉప అధ్యక్షులు శ్రీనివాస్ రావు, సోషల్ మీడియా కన్వీనర్ వినోద్,యూత్ ప్రధాన కార్యదర్శి అజిత్ రావు,ఉప అధ్యక్షులు అశోక్, అడేపు రవి,సర్పంచులు,నాయకులు,ప్రజాప్రతినిధులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కల నెరవేర్చా ఎమ్మెల్యే

**కురిషి భూముల పట్టాలు మంజూరు చేయుంచా**
**రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**





**అగ్నిధారన్యూస్, (రామగుండం):** రామగుండం నియోజకవర్గంలో పెద్దంపేట రాయదండి గ్రామాల రైతులు ఖుషి కం భూముల పట్టాల కోసం ఇక్కడి రైతులు గత యాభై ఏళ్లుగా ఎదురు చూస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో ఈ కురిషి కం భూములకు పట్టాలు మంజూరు చేయించి వారి దశాబ్దాల కల నెరవేర్చని రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం అంతర్గం మండలం పెద్దపేట గ్రామంలో ఖుషి కం భూముల పటాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ... గత ఎన్నికల్లో పెద్దంపేట గ్రామ అక్కలు చెల్లెల్లు అంతా తమకు అండగా నిలిచి తమ గెలుపు కోసం కృషి చేశారని వారి రుణం తీర్చుకునే లా పెద్దంపెట గ్రామ అక్క చెల్లెల పేర్లమీద ఖుషి కం భూముల పటాలను మంజూరు చేయించానని చెప్పారు. పెద్దంపేట రాయదండి రైతులు తమకు కురిసికం భూములు పట్టాలు మంజూరు చేయించాలని తమను కోరడం జరిగిందని ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కి విన్నవించి, భూములకు పట్టాలు మంజూరు కోసం తాము కృషి చేశామని చెప్పారు. 15 రోజుల్లో గ్రామాల్లో సర్వే చేయుంచి పట్టాలు మాంజూరు చేయంచన్నారు. రాబోవు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కి మద్దతుగా నిలువాలని కారు గుర్తుకు ఓటు వేసి భారి మ్జెజార్టీ అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ ఆముల నారాయణ నాయకులు కౌశిక హరి సర్పంచ్ భాగ్యమ్మ ధర్మాజీ కృష్ణ ఎంపిటిసి కొలిపాక శరణ్య మధుకర్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి పరీక్షల్లో గ్రామ ప్రజలు



**అగ్నిధార న్యూస్,పాపన్నపేట:** హైదరాబాద్ కొంపల్లి లోని సురేఖ హాస్పిటల్ ఆధ్వర్యంలో..పాపన్నపేట లోని ఓ పాఠశాలలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.కంటి పరీక్షలు,బిపి షుగర్,థైరాయిడ్ టెస్టులు వైద్యులు ప్రజలకి నిర్వహించి వారికి ఉచిత సేవలు అందించారు.క్యాట్రాక్,టేరిజియం వంటి సమస్యలకు కొంపల్లి ప్రధాన కార్యాలయం హాస్పిటల్ కు సమస్య గల వారు రావాలని వైద్యులు సూచించారు.కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారికి ఆరోగ్యశ్రీ కార్డులో సదుపాయాలు ఉన్నా వాటికి ఉచితంగా సేవలందిస్తామని తెలిపారు.ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు హాస్పిటల్ యాజమాన్యం వంజరి ఉదయ్ కుమార్ కి అభినందించారు.ఇందులో భాగంగా డాక్టర్ పూజ,యాజమాన్య సిబ్బంది మేనేజర్ అగ్నిస్,ప్రభాకర్,జ్యోత్స్న అనిల్,శిరీష,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన మంత్రి కొప్పుల



**అగ్నిదారన్యూస్ (ఎండపల్లి)** వెల్గటూర్ మండలం రాజక్కపల్లె, వెల్గటూర్, వెంకటాపూర్, పాశిగామ గ్రామాల్లో 2 కోట్ల 50 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్.

## మండల అధ్యక్షులు వైద్యనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రావస్ యోజన కార్యక్రమం




అగ్నిధార న్యూస్ ( సంగారెడ్డి జిల్లా) కోహిర్ మండలంలో భారతీయ జనతా పార్టీ ప్రావస్ యోజన కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు వైద్యనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రావస్ యోజన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రవస్ యోజన రెండు మండలాల ఇంచార్జ్ జిల్లా అధికార ప్రతినిధి చింతల్ఘాట్ సుధీర్ కుమార్ మరియు మండల ఇంచార్జ్ మల్లికార్జున్ పాటిల్ జహీరాబాద్ అసెంబ్లీ ఫుల్ టైమర్ నర్సింహ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ అనిల్ బీ జె వై యం అసెంబ్లీ కన్వీనర్ నరేష్ పటేల్ బీజేవైఎం కోహిర్ మండల్ అధ్యక్షులు రాము ముదిరాజ్ జహీరాబాద్ అసెంబ్లీ బిజెపి సోషల్ మీడియా కో కన్వీనర్ సతీష్ బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ హరీష్ పాటిల్ జరాసంఘం మండల్ అధ్యక్షుడు బీ జే వై యం బంటు విశ్వనాథ్ బిజెపి టౌన్ ప్రెసిడెంట్ సంతోష్ బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ వరప్రసాద్ మరియు సీనియర్ నాయకులు నర్సింలు మల్లేష్ కే నర్సింలు మల్లేష్ యాదవ్ గోవింద్ నర్సింగ్ పవర్ కోహిర్ మండల నాయకులు భూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## సిసి రోడ్లను ప్రారంభించిన సర్పంచ్



**అగ్నిధారన్యూస్, సుల్తానాబాద్ రూరల్:** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని నారాయణరావు పల్లె గ్రామంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ నిధులతో ఈ పంచాయతీ భవనాన్ని సిసి రోడ్లను గ్రామసర్పంచ్ మోలుగురి వెంకటలక్ష్మి అంజయ్య గౌడ్ ప్రారంభించారు. చిన్న చిన్న గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ పంచాయతీ భవనాన్ని పదిహేను లక్షల వ్యయంతో నిర్మించి నారాయణరావు పల్లెలో పలు సిసి రోడ్లు ఏర్పాటు చేస్తూ ప్రారంభించామని ఆమె తెలిపారు. గ్రామంలో ప్రజా ప్రతినిధుల సహకారంతో త్వరలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెల్కల రామచంద్రారెడ్డి వార్డు సభ్యులు గుర్రం మల్లేశం టిఆర్ఎస్ నాయకులు మొలుగూరి అంజయ్య గౌడ్ గ్రామ కార్యదర్శి వేముల సురేష్ గుర్రం సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలే మహారాణులు

**మెదక్ :** సిద్ధిపేట జిల్లాలో మొత్తం 9,25,398 మంది ఓటర్లు ఉండగా, అందులో మహిళల ఓట్లు 4,68,140 ఉన్నాయి.పురుషుల ఓట్లు 4,57,178 మాత్రమే ఉన్నాయి. సిద్దిపేట జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లదే ఆధిపత్యం ఉంది.సిద్దిపేట నియోజకవర్గంలో మొత్తం 2,28,523 ఓట్లు ఉండగా, వారిలో పురుషుల ఓట్లు 1,12, 938 ఉంటే మహిళా ఓటర్లు 1,15,520.. ఇతరులు 69 మంది , ప్రవాస ఓటర్లు ఐదుగురు, సర్వీస్ ఓటర్లు 107 మంది ఉన్నారు.దుబ్బాక నియోజకవర్గంలో మొత్తం 1,94,664 ఓటర్లు ఉన్నారు.వారిలో పురుష ఓటర్లు 95,305 ,మహిళా ఓటర్లు 99,359 , ప్రవాస ఓటర్లు మూడు, సర్వీస్ ఓటర్లు 57 మంది ఉన్నారు.గజ్వేల్ నియోజకవర్గంలో మొత్తం, 2,65, 636 ఓటర్లు ఉన్నారు. వారిలో, పురుషులు 1,31,774 , మహిళలు 1, 33, 855 ఉండగా, ప్రవాసులు ఇద్దరు, సర్వీస్ ఓటర్లు 72 మంది ఉన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మొత్తం 2,36, 575 ఓటర్లు ఉండగా, పురుషులు 1, 17,165, మహిళలు 1,19, 406, ఇతరులు నలుగురు, ప్రవాసులు 9, సర్వీస్ ఓటర్లు 214 మంది ఉన్నారు.

**మెదక్ జిల్లాలో...**

మెదక్ జిల్లాలో మొత్తం 4,34,275 మంది ఓటర్లు ఉన్నారు . అందులో పురుషులు 2,09, 927, మహిళలు 2,24, 337, ఇతరులు 11, ప్రవాసులు 9, సర్వీస్ ఓటర్లు 124 మంది ఉన్నారు. మెదక్ నియోజకవర్గంలో మొత్తం 2, 14,064 ఓటర్లు ఉన్నారు. అందులో పురుష ఓటర్లు 1,02,340, మహిళా ఓటర్లు 1,11, 720, ఇతరులు 4 ఉన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో 2,20,211 ఓటర్లు ఉన్నారు. పురుష ఓటర్లు 1,07, 584, మహిళలు 1,12,617, ఇతరులు 11మంది ఉన్నారు.సంగారెడ్డి జిల్లాలో పురుష ఓటర్లే అధికం...

## అభ్యర్థులు ఎవరైనా కలిసి పనిచేస్తాం : మెదక్ భాజపా




**అగ్నిధార న్యూస్,పాపన్నపేట:** మెదక్,నర్సాపూర్,భాజపా ఎమ్మెల్యే అభ్యర్థులుగా పార్టీ ఎవరిని ప్రకటించిన మేమంతా కలిసి పని చేస్తామని,విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని రాష్ట్ర,జిల్లా నాయకులు పేర్కొన్నారు.ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గమ్మను ఆదివారం వారు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా ఎన్నికల ఇంచార్జ్ ఈశ్వర్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో భాజపా ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇందులో భాగంగా మెదక్ భాజపా జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి రాజశేఖర్,కరణం పరిణితి,సింగాయి పల్లి గోపి,నందు జనార్దన్ రెడ్డి,మురళి యాదవ్,మండల అధ్యక్షుడు సంతోష్ చారి,నాయకులు మల్లేష్,రమేష్,నల్లాల విజయ్,సురేష్,పంజా విజయ్ కుమార్,రంజిత్ రెడ్డి,రఘువీరా రెడ్డి,సుభాష్ చంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** ఆమనగల్లు పట్టణం గిరిజన బిడ్డల కోసం సమ్మక్క, సారక్క విశ్వవిద్యాలయం ప్రకటించిన సందర్భంగా, భారతీయ జనతా పార్టీ నాయకుడు మాజీ బీసీ కమిషనర్ సభ్యులు తల్లోజు ఆచారి ఆధ్వర్యంలో బీజేపీ సీనియర్ నాయకులు కలిసి భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం, పుష్పాభిషేకం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కండే హరిప్రసాద్, చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మున్సిపల్ కౌన్సిలర్స్, గోరటి నర్సింహా, శ్రీకాంత్ సింగ్, మీడియా ఇంచార్జి రవి రాథోడ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ సర్టిఫికెట్ల గోల్ మాల్




**హైదరాబాద్ :** తెలంగాణ మెడికల్ సీట్ల భర్తీ వ్యవహారంలో నకిలీ స్థానిక ధృవీకరణ పత్రాల వ్యవహారం కలకలం రేపుతోంది. నకిలీ ధృవపత్రాలతో అక్రమంగా ఎంబిబిఎస్ సీట్లను పొందిన ఏడుగురు విద్యార్థులపై తెలంగాణ పోలీసులు కేసులు నమోదు చేశారు. వీరి అడ్మిషన్లను రెండు రోజుల క్రితం కాళోజీ యూనివర్శిటీ రద్దు చేసింది. వీరిలో కొందరిని ఇప్పటికే అరెస్ట్ చేశారు. ఏపీకి చెందిన పోపులు సుబ్రహ్మణ్య సాయితేజ, వానిపెంట సాయిప్రీతికారెడ్డి, తమ్మినేని విష్ణుతేజా రెడ్డి, తన్నీరు సంజయ్, అరికట్ల హనుమాన్ రెడ్డి, టేకులపల్లి మహేష్, గేర్లె భార్గవ్ ధర్మతేజ, యశ్వంత్ నాయుడులను అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించారు.తప్పుడు ధృవీకరణ పత్రాలు రూపొందించిన కన్సల్టెన్సీ నిర్వాహకుడు కామిరెడ్డి నాగేశ్వరరావును కూడా గుర్తించారు. విజయవాడలో కన్సల్టెన్సీ నిర్వహిస్తున్న నాగేశ్వరరావు ఈ అక్రమాలకు ప్రధాన సూత్రధారిగా గుర్తించారు. విద్యార్థులతో పాటు నిర్వాహకుడిపై వరంగల్ మట్టెవాడ పిఎస్‌లో కేసు నమోదైంది. కాళోజీ యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.2023-24 విద్యా సంవత్సరానికి ఎంబిబిఎస్,బిడిఎస్ సీట్ల భర్తీ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కాళోజీ వర్శిటీ నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ క్రమంలో ఎంబిబిఎస్ సీట్లు వచ్చిన ఏడుగురు విద్యార్థులు సమర్పించిన పత్రాలపై వర్శిటీ అధికారులకు అనుమానం రావడంతో దర్యాప్తు జరిపారు. విద్యార్థులు ఆరు నుంచి 9వ తరగతి వరకు తెలంగాణ రాష్ట్రంలో చదువుకున్నట్లు పత్రాలు సమర్పించారు. రాష్ట్రపతి ఉత్తర్వుల ఆధారంగా వీరికి లోకల్ కోటలో సీట్లను కేటాయించారు.విద్యార్థులు పదోతరగతితో పాటు ఇంటర్ ఆంధ్రప్రదేశ్‌లో చదువుకున్నారు. నీట్ పరీక్షను కూడా విజయవాడలోనే రాశారు. వీరిని అనుమానించిన యూనివర్శిటీ అధికారులు ఒరిజినల్ పత్రాలతో నేరుగా వర్శిటీలో వెరిఫికేషన్‌కు హాజరు కావాలని ఆదేశించారు. విద్యార్థులు తమ తరపున కన్సల్టెన్సీ నిర్వాహకుడు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేశాడని వెల్లడించారు. కామిరెడ్డి నాగేశ్వరరావు తమ తరపున ధృవపత్రాలను అప్‌లోడ్ చేసినట్లు చెప్పడంతో ఆ ధృవపత్రాలను నకిలీగా తేల్చిన యూనివర్శిటీ అధికారులు విద్యార్థులతో పాటు నిర్వాహకుడిపై ఫిర్యాదు చేశారు. దీంతో వారిపై కేసు నమోదు చేసి నిర్వాహకుడిని అరెస్ట్ చేశారు.ఏపీలో చదువుకున్న విద్యార్థికి తెలంగాణలో స్థానిక ధృవీకరణ ఏ ప్రాతిపదికన ఇచ్చారో వివరణ ఇవ్వాలంటూ అలంపూర్ తహసీల్దార్‌కు తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. మెడికల్ సీట్ల భర్తీలో 85శాతం స్థానిక కోటా విషయంలో ప్రభుత్వ ఉత్తర్వులను ఇప్పటికే హైకోర్టు సమర్థించింది. స్థానికత విషయంలో మాత్రం సడలింపులు ఇచ్చింది.ఈ క్రమంలో ఒకటి నుంచి 10వ తరగతి వరకు కర్నూలులో, ఇంటర్‌ను కృష్ణా జిల్లాలో చదివిన ఓ విద్యార్థినికి మెడికల్ అడ్మిషన్ నిమిత్తం అలంపూర్‌లో 18 ఏళ్లుగా నివాసం ఉంటున్నట్లు ధ్రువీకరణ పత్రం జారీ చేయడాన్ని తెలంగాణ హైకోర్టు తప్పుబట్టింది.ధ్రువపత్రం ఇవ్వడానికి కారణాలపై రెండు వారాల్లో వివరణ ఇవ్వాలంటూ అలంపూర్ ఎమ్మార్వోకు ఆదేశాలు జారీ చేస్తూ విచారణను అక్టోబరు 31కి వాయిదా వేసింది. మెడికల్ అడ్మిషన్లకు సంబంధించిన నిబంధనపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం నివాస ధ్రువీకరణపత్రం సమర్పించినా తన వినతిపత్రాన్ని పరిగణనలోకి తీసుకోకపోవడాన్ని సవాలు చేస్తూ జోగులాంబ-గద్వాల జిల్లా అలంపూర్‌కు చెందిన సింగోటం వెన్నెల హైకోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ ఎన్.వి.శ్రవణ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం నివాస ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించినా మెడికల్ కోర్సుల్లో అడ్మిషన్ ప్రక్రియలో స్థానిక కోటా కింద కాళోజీ యూనివర్సిటీ పరిగణనలోకి తీసుకోలేదని పిటిషనర్ పేర్కొన్నారు. తన వినతిపత్రాన్ని తిరస్కరిస్తూ యూనివర్సిటీ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేసి అడ్మిషన్ ఇచ్చేలా ఆదేశాలు జారీచేయాలని కోరారు. యూనివర్శిటీ వాదనలను విన్న ధర్మాసనం ఏపీలో చదివిన విద్యార్థినికి నివాస ధ్రువీకరణ పత్రాన్ని ఏ ప్రాతిపదికన ఇచ్చారో, ఏ ప్రాతిపదికన ధృవీకరణ మంజూరు చేశారో వివరణ ఇవ్వాలంటూ అలంపూర్ ఎమ్మార్వోను ఆదేశించింది.తెలంగాణ స్థానికత కలిగి, ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారికి స్థానికత విషయంలో రెవిన్యూ అధికారులు విచారణ తర్వాత ధృవీకరణలు మంజూరు చేయాలని తెలంగాణ హైకోర్టు గత నెలలో ఆదేశించింది.

## కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ బిఆర్ఎస్ పార్టీలో చేరిక



**అగ్నిదారన్యూస్ (ఎండపల్లి)** ధర్మపురి నియోజకవర్గం గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ అల్లాడి వేణు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. అల్లాడి వేణు వెంట 20 మంది కార్యకర్తలకు మంత్రి కండువా కప్పి పార్టీలోకి మంత్రి ఆహ్వానించారు

## అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి



**అగ్నిదారన్యూస్ (ఎండపల్లి)** బుగ్గారం మండలం శకల్లా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 20 లక్షల తో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు.

# బిజినెస్

## టీ హబ్ స్టార్టప్ బోల్ట్ ఎర్త్‌కు నిధులు



హైదరాబాద్ : టీ హబ్ స్టార్టప్ ఎకోసిస్టమ్ నుంచి వచ్చిన బోల్ట్ ఎర్త్ ఈవీ స్టార్టప్‌కు 20 మిలియన్ల డాలర్ల నిధులు సమకూరాయి. దేశ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలు గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో చార్జింగ్ వంటి మౌలిక వసతులు కల్పిస్తూ ఏర్పాటైన బోల్ట్ ఎర్త్ స్టార్టప్‌కు పెద్ద మొత్తంలో నిధులు రావడం పట్ల టీ హబ్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా 1100 నగరాల్లో 3 వేల చార్జింగ్ పాయింట్‌లను ఇప్పటికే ప్రారంభించి కార్యకలాపాలు నిర్వహిస్తున్నది.

## హైదరాబాద్ మార్కెట్లోకి ఆస్టన్ మార్టిన్ అల్ట్రాలగ్జరీ కారు



**హైదరాబాద్ :** అల్ట్రా లగ్జరీ స్పోర్ట్స్ కార్ల తయారీ కంపెనీ ఆస్టన్ మార్టిన్ హైదరాబాద్ మార్కెట్లోకి ఆస్టన్ మార్టిన్ డీబీ 12 కారును విడుదల చేసింది. దీన్ని ప్రారంభ ధర రూ.4.59 కోట్లు (ఎక్స్‌షోరూమ్). అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన ఈ లగ్జరీ కారు ప్రపంచంలోనే తొలి 'సూపర్ టూరర్' అని ఆస్టన్ మార్టిన్ బ్రాండ్ మేనేజర్ (సేల్స్) జై మెహ్రా తెలిపారు. ఇప్పటికే దేశీయ లగ్జరీ కార్ల మార్కెట్లోకి ఆస్టన్ మార్టిన్ డీబీఎక్స్, డీబీఎక్స్ 707 కార్లను విడుదల చేసింది. తాజాగా విడుదల చేసిన డీబీ12తో భారత లగ్జరీ కార్ల మార్కెట్లో కంపెనీ మరింత పట్టు సాధించనుంది. భారత అల్ట్రా లగ్జరీ కార్ల మార్కెట్‌లో ఆస్టన్ మార్టిన్ కొత్త ఒరవడి సృష్టించగలదని ఆస్టన్ మార్టిన్ రీజినల్ ప్రెసిడెంట్ (ఏషియా) గ్రెగోరి ఆడమ్స్ అన్నారు.

# కట్టిన ఇల్లు కొంటే లాభమా?

## కడుతున్నప్పుడే ఇంటిని బుక్ చేసుకుంటే బెటరా?

ఒకప్పుడు సొంతిల్లు ఒక కల మాత్రమే! ఇప్పుడు కలల సౌధాన్ని పెట్టుబడికి స్వర్గంగా భావిస్తున్నారు. భవిష్యత్ అవసరాలు దృష్టిలో ఉంచుకొని ఇంటిపై పెట్టుబడి పెడుతున్నారు. ఇంటినుంచి ప్రతినెలా అద్దె రూపంలో ఆదాయం సమకూరాలనీ కోరుకుంటున్నారు. భవిష్యత్తులో అమ్మితే ఏ మేరకు లాభాలు వస్తాయో లెక్కలు వేసుకొని మరీ ఇన్వెస్ట్ చేస్తున్నారు. అయితే, నిర్మాణంలో ఉన్న ఇంటిని కొంటే అధిక లబ్ధి చేకూరుతుందా? పూర్తయిన ఇంటిని ఎంచుకుంటే ఉత్తమమా? ఏ ఎంపిక యజమానికి మేలు చేస్తుందో తెలుసుకుందాం..

వరుణ్, చరణ్ ఒకే సంస్థలో ఉద్యోగులు. ఇద్దరివీ మంచి జీతాలు. పెండ్లిళ్లు అయ్యాయి. హాయిగా జీవనం గడుపుతున్నారు. ఒకరోజు మాటల్లో ఇల్లు తీసుకోవాలనే ఆలోచన వచ్చింది. వరుణ్ నిర్మాణం పూర్తయిన ఇల్లు కొంటానన్నాడు. చరణ్ నిర్మాణంలో ఉన్న ఇల్లయితే తక్కువలో వస్తుందని చెప్పుకొచ్చాడు. అన్ని విషయాల్లో ఏకతాటి మీద ఉండే ఈ స్నేహితులు ఇంటి విషయంలో ఏకాభిప్రాయానికి రాలేకపోయారు. కొన్నాళ్లకు వరుణ్ ఆఫీస్‌కు దగ్గర్లో రూ.కోటిలో ట్రిపుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ కొన్నాడు. గృహ ప్రవేశానికి చరణ్ దంపతులనూ పిలిచాడు. సరదాగా కాలక్షేపం చేశారు. వరుణ్ గృహప్రవేశం నాడే.. చరణ్ నిర్మాణంలో ఉన్న ఒక అపార్ట్‌మెంట్ చూశాడు. అందులో తన బడ్జెట్‌లో ఉన్న ఒక ఫ్లాట్ బుక్ చేసుకున్నాడు. ముందస్తు ఒప్పందం ప్రకారం నాలుగేండ్ల తర్వాత ఆ ఫ్లాట్ చరణ్ సొంతమైంది. ముందుగా బుక్ చేసుకోవడం వల్ల మార్కెట్ ధర కన్నా తనకు తక్కువ ధరకే ఫ్లాట్ వచ్చిందని చెప్పుకొన్నాడు చరణ్.

**ఎవరికెంత లాభం?**

ఇద్దరు మిత్రుల కథ చదివారుగా! ఇద్దరూ ఎంతోకొంత లాభపడ్డవాళ్లే! కానీ, ఎవరు ఎంత లబ్ధి పొందారో ఇప్పుడు చూద్దాం. వరుణ్ కోటి రూపాయలు పెట్టి గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఫ్లాట్ తీసుకున్నాడు. పదిహేను లక్షలు



బయానా ఇచ్చి.. మిగతా రూ.85 లక్షలు 20 ఏండ్ల కాల పరిమితితో బ్యాంకులో గృహ రుణం తీసుకున్నాడు. గృహప్రవేశమైన మరుసటి నెల నుంచీ రుణ వాయిదా రూ.77వేలు చెల్లించడం మొదలుపెట్టాడు. అంతకుముందు రూ.25 వేలు ఇంటి అద్దె కట్టేవాడు. దానికి అదనంగా రూ.52వేలు కలిపి వాయిదా చెల్లించడం మొదలుపెట్టాడు. ఇప్పుడు చరణ్ సంగతి చూద్దాం. నిర్మాణంలో ఉన్న ఫ్లాట్‌కు రూ.10 లక్షలు టోకెన్ అమౌంట్‌గా చెల్లించాడు. మిగతా రూ.90 లక్షలకు గానూ నాలుగు వాయిదాల్లో రూ.22.5 లక్షల చొప్పున రుణం మంజూరైంది. విడుదలైన రుణానికి మాత్రమే వడ్డీ చెల్లించేలా ఒప్పందాలు జరిగాయి. అంటే మొదటి రుణ వాయిదా రూ.22.5 లక్షలకు చరణ్ ఆ ఏడాదికి రూ.2 లక్షలు వడ్డీ చెల్లించాడన్నమాట. రెండో ఏడాది రూ.4 లక్షలు, మూడో ఏడాది రూ.6 లక్షలు, నాలుగో ఏడాది రూ.8 లక్షలు ఇలా ఇల్లు సొంతమయ్యే నాటికి రూ.20 లక్షలు వడ్డీ చెల్లించాడు. ఈ నాలుగేండ్లలో మొదటి రెండేండ్లు ఇంటి అద్దె నెలకు రూ.25వేల చొప్పున రూ.6 లక్షలు, ఇంటి యజమాని అద్దె పెంచడంతో తర్వాతి రెండేండ్లకు నెలకు రూ.30వేల చొప్పున రూ.7.2 లక్షలు అద్దె చెల్లించాడు. మొత్తంగా నాలుగేండ్లలో రుణం మీద వడ్డీ, ఇంటి అద్దె రూపంలో రూ.32 లక్షలు కట్టాడు. ఫ్లాట్ చరణ్ సొంతమయ్యేనాటికి దాని విలువ రూ.1.40 కోట్లకు పెరిగింది. ఇన్నేండ్లూ అతను కట్టింది మినహాయిస్తే పొందిన నికర లాభం రూ.8 లక్షలు మాత్రమే! అదే సమయంలో ఫ్లాట్ ఎప్పుడు పూర్తవుతుందా అని పడిగాపులు కాయడం, పనులు ఆగినప్పుడల్లా బిల్డర్‌ను కలవడం ఇదీ తంతు! వరుణ్ విషయానికొస్తే.. నాలుగేండ్లుగా సొంత ఫ్లాట్‌లో ఏ రందీ లేకుండా నెలనెలా వాయిదా చెల్లిస్తూ నింపాదిగా కాలం గడిపాడు.

**పెట్టుబడిగా చూడొద్దు**

ఈ ఇద్దరి ఎంపికా సరైనదే! కానీ, వీరిలో ఎక్కువ సంతృప్తిగా ఉన్నది మాత్రం వరుణ్ అని చెప్పక తప్పదు. ఇంటిని పెట్టుబడిగా భావించినప్పుడు ఇలాంటి సమస్యలు వస్తుంటాయి. మనం ఉండాల్సిన ఇంటిని ఇన్వెస్ట్‌మెంట్‌గా భావించొద్దు. ఇల్లు తీసుకోవాలని ఫిక్సయ్యాక వీలైనంత త్వరగా అది సొంతమవ్వాలి. పేరుమోసిన నిర్మాణ సంస్థలు అనుకున్న సమయానికి ఇంటిని అప్పగిస్తాయి. మరికొన్ని సంస్థలు మాత్రం గడువు ముగిసినా ఇంటికి గడప కూడా పెట్టవు. అలాంటి సమయాల్లో ఇల్లు సొంతమయ్యే నాటికి దాని మీద ఉన్న మోజు కాస్తా తీరిపోతుంది. అలాగని, నిర్మాణంలో ఉన్న ఇల్లు తీసుకోవద్దని కాదు! కొన్ని నిర్మాణ సంస్థలు ప్రీలాంచ్ సమయంలో తక్కువ ధర ఆఫర్ చేస్తుంటాయి. వాటిలో పెట్టుబడి పెట్టడం వల్ల చాలా సందర్భాల్లో లాభం పొందొచ్చు. కానీ, అది మీ సొంతింటి కల నెరవేరిన తర్వాత అదనపు పెట్టుబడి అయితే సరైన ఎంపిక అనిపించుకుంటుంది. అందుకే, ఇల్లు తీసుకునేటప్పుడు వీలైనంత త్వరగా మీ చేతికొచ్చే నెలవుకే ఓటేయండి. మనం ఉండాల్సిన ఇంటిని ఇన్వెస్ట్‌మెంట్‌గా భావించొద్దు. ఇల్లు తీసుకోవాలని ఫిక్సయ్యాక వీలైనంత త్వరగా అది సొంతమవ్వాలి. పేరుమోసిన నిర్మాణ సంస్థలు అనుకున్న సమయానికి ఇంటిని అప్పగిస్తాయి. మరికొన్ని సంస్థలు మాత్రం గడువు ముగిసినా ఇంటికి గడప కూడా పెట్టవు. అలాంటి సమయాల్లో ఇల్లు సొంతమయ్యే నాటికి దాని మీద ఉన్న మోజు కాస్తా తీరిపోతుంది.

## జీఎస్‌టీలో రికార్డులు, రిటర్నులకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటంటే..?

జీఎస్‌టీ కింద నమోదైన వ్యాపారస్తులు జీఎస్‌టీ చట్టంలో సూచించిన రికార్డులు, రిజిస్టర్లు నిర్వహించటంతో పాటు సంబంధిత రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుందనే విషయం తెలిసిందే. అయితే చాలా సందర్భాల్లో వారి రికార్డుల్లోని వివరాలకు, దాఖలు చేసిన రిటర్నులకు పొంతన ఉండటం లేదు. అలాగే ఒక రిటర్న్‌లోని వివరాలకు మరొక రిటర్న్‌లోని వివరాలకు కూడా సరైన పొంతన ఉండటం లేదు. దీంతో అనేక సమస్యలు ఎదుర్కొనాల్సి ఉంటుంది. క్రమపద్ధతి ప్రకారం అకౌంట్స్ నిర్వహించటం ద్వారా రిటర్న్ ఫైలింగ్ సులభతరం చేసుకోవచ్చు. జీఎస్‌టీ నిబంధనల ప్రకారం కచ్చితంగా నిర్వహించాల్సిన కొన్ని రికార్డులు ఉన్నాయి. ప్రొడక్షన్, తయారీ (తయారీ రంగంలో ఉన్న వారికి), ఇన్‌వార్డ్, అవుట్ వార్డ్ సరఫరాలు, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ), స్టాక్, పన్ను చెల్లింపు మొదలైన వివరాలతో రికార్డులను కచ్చితంగా నిర్వహించాలి. మరి వీటిని ఎప్పటి వరకు ఉంచాలంటే సంబంధిత సంవత్సరానికి సంబంధించిన వార్షిక రిటర్న్ దాఖలు చేయటానికి గల గడువు నుంచి అంటే డ్యూ డేట్ నుంచి ఆరు సంవత్సరాలు కచ్చితంగా ఉంచాలి. ఉదాహరణకు 2017-18కి సంబంధించి వార్షిక రిటర్న్ దాఖలు చేయటానికి గడువు 2020 ఫిబ్రవరి. కాబట్టి 2017-18కి సంబంధించిన రిజిస్టర్లు, రికార్డులు కనీసం 2026 ఫిబ్రవరి వరకు ఉంచాలి. అంతేకానీ, 2017 నుంచి ఆరు సంవత్సరాలు లెక్కించి 2023 వరకు అంటే సరిపోదు. అలాగే ఏదైనా అప్పీల్‌లో లేదా కోర్టులో కేసు నడుస్తున్నా, డిపార్ట్‌మెంట్‌లో ఇన్వెస్టిగేషన్ నడుస్తున్నా.. సంబంధిత రికార్డులు కేసు పూర్తయిన తర్వాత కనీసం ఒక సంవత్సరం పాటు ఉంచాలి. అలాగే చాలా మంది ముఖ్యంగా చిన్న, మధ్య తరహా వ్యాపారస్తులు ఎదుర్కొనే సమస్య రిటర్నుల్లో కావాల్సిన సమాచారం సరిగ్గా నింపలేక పోవటం, ముఖ్య రిటర్నుల మధ్య పొంతన లేకపోవటం. దీన్నే 'మిస్ మ్యాచ్' అంటారు. జీఎస్‌టీఆర్-2బీ, జీఎస్‌టీఆర్-1 వివరాలతో జీఎస్‌టీఆర్-3బీ వివరాలు మిస్ మ్యాచ్ కావటం చాలాసార్లు జరుగుతుంది.

# స్పోర్ట్స్

# ఆసీస్‌పై భారత్ గెలుపు



స్వదేశంలో వన్డే ప్రపంచకప్-2023 టోర్నీని టీమిండియా ఘన విజయంతో ఆరంభించింది. తమ ఆరంభ మ్యాచ్‌లో రోహిత్ సేన ఆదివారం ఆస్ట్రేలియాతో తలపడింది. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిన భారత జట్టు తొలుత ఫీల్డింగ్ చేసింది. ఈ క్రమంలో జస్‌ప్రీత్ బుమ్రా మూడో ఓవర్ రెండో బంతికి ఆసీస్ ఓపెనర్ మిచెల్ మార్ష్‌ను డకౌట్ చేసి శుభారంభం అందించాడు. ఆ తర్వాత కుల్దీప్ యాదవ్ డేవిడ్ వార్నర్(41) వికెట్ తీశాడు.

**జడ్డూకు 3 వికెట్లు**

అనంతరం 27.1 ఓవర్లో రవీంద్ర జడేజా స్టీవ్ స్మిత్(46)ను బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత 30వ ఓవర్ రెండో బంతికి మార్నస్ లబుషేన్‌ను కూడా పెవిలియన్‌కు పంపాడు. అదే ఓవర్లో అలెక్స్ క్యారీ(0)ని ఎల్బీడబ్ల్యూ చేశాడు. ఇక మరోసారి కుల్దీప్ తన మాయాజాలంతో గ్లెన్ మాక్స్‌వెల్(15)ను బౌల్డ్ చేయగా.. రవిచంద్రన్ అశ్విన్ కామెరాన్ గ్రీన్(8) పనిపట్టాడు. మరోసారి రంగంలోకి దిగిన బుమ్రా.. జోరుగా ఆడుతున్న కమిన్స్(15)ను పెవిలియన్‌కు పంపగా.. హార్దిక్ పాండ్యా ఆడం జంపా(6) వికెట్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక 49.3వ ఓవర్లో మహ్మద్ సిరాజ్ మిచెల్ స్టార్క్(28)ను అవుట్ చేయడంతో ఆసీస్ కథ ముగిసింది.

**ఆరంభంలోనే షాకులు**

భారత బౌలర్ల విజృంభణతో ఆస్ట్రేలియా 199 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ క్రమంలో స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాకు ఆరంభంలోనే వరుస ఎదురుదెబ్బలు తగిలాయి. ఓపెనర్లు ఇషాన్ కిషన్, రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ వరుసగా డకౌట్ అయ్యారు. పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఈ క్రమంలో వన్‌డౌన్ బ్యాటర్ కింగ్ విరాట్ కోహ్లి, వికెట్ కీపర్ కేఎల్ రాహుల్ టీమిండియాను ఆదుకున్నారు. వరల్డ్‌కప్ చరిత్రలో నాలుగో వికెట్‌కు రికార్డు స్థాయిలో 165 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి జట్టును గట్టెక్కించారు.

**కోహ్లి, రాహుల్ అద్భుత ఇన్నింగ్స్**

**ఆదుకున్న కోహ్లి, రాహుల్**

సిక్సర్లకు యత్నించకుండా కేవలం ఫోర్లు బాదుతూ.. ఆచితూచి ఆడుతూ ఒక్కో పరుగు పోగుచేస్తూ స్కోరు బోర్డును ముందుకు నడిపారు. ఈ మ్యాచ్‌లో మొత్తంగా 116 బంతులు ఎదుర్కొని 85 పరుగులు సాధించాడు. ఇందులో ఆరు బౌండరీలు ఉన్నాయి. కాగా 38వ ఓవర్ నాలుగో బంతికి కోహ్లి అవుట్ కావడంతో క్రీజులోకి వచ్చిన హార్దిక్ పాండ్యాతో కలిసి కేఎల్ రాహుల్ సిక్సర్‌తో టీమిండియాను విజయతీరాలకు చేర్చాడు. రాహుల్ 115 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌ల సాయంతో 97 పరుగులతో అజేయంగా నిలవగా.. హార్దిక్ పాండ్యా 8 బంతుల్లో 1 సిక్సర్ సాయంతో 11 పరుగులు చేశాడు.

**పాండ్యా మెరుపులు**

దీంతో 41.2 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించిన టీమిండియా ఆస్ట్రేలియాపై 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. వరల్డ్‌కప్-2023లో బోణీ కొట్టింది. ఆద్యంతం అద్భుతంగా ఆడిన రాహుల్‌ను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది.





# జగపతిబాబు సంచలన ప్రకటన

## అభిమాన సంఘాలు, ట్రస్టుతో సంబంధం తెంచుకున్నట్టు 'ఎక్స్' వేదికగా వెల్లడి

ప్రముఖ సినీనటుడు జగపతి బాబు 'ఎక్స్' వేదికగా కొందరు అభిమానుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై అభిమాన సంఘాలు, ట్రస్టుతో తనకు ఎటువంటి సంబంధం ఉండదని ప్రకటించారు. అభిమానం పేరిట తాను ఇబ్బంది పడే పరిస్థితి తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 33 ఏళ్లుగా అభిమానులు తన కుటుంబంగా, శ్రేయోభిలాషులుగా తన ఎదుగుదలకు కారణమయ్యారని జగపతిబాబు గుర్తు చేసుకున్నారు. తనూ అభిమానుల కష్టసుఖాల్లో తోడుగా ఉన్నానని చెప్పుకొచ్చారు. అభిమానుల ఇబ్బందులు తనవిగా భావించి వారికి అండగా నిలిచానన్నారు. అయితే, కొంతమంది మాత్రం అభిమానం కంటే తన నుంచి ఆశించడం ఎక్కువైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అభిమానం పేరిట తాను ఇబ్బంది పడే పరిస్థితి తీసుకొచ్చారన్నారు. దీంతో, ఇకపై అభిమాన సంఘాలు, ట్రస్టుకు దూరంగా ఉండేందుకు నిర్ణయించుకున్నట్టు తేల్చి చెప్పారు. అయితే, తనపై ప్రేమ కురిపించే అభిమానులకు మాత్రం ఎప్పుడూ తోడుగా ఉంటానని పేర్కొన్నారు. మరోవైపు, నెటిజన్లు జగపతి బాబుకు అండగా నిలుస్తున్నారు. ఆయన నిర్ణయం సమర్థనీయమంటూ కామెంట్స్ చేస్తున్నారు.



# రామ్‌కు జోడీగా సారా

అంత నెగెటీవ్ టాక్ వచ్చిన స్కంద బాక్సాఫీస్ దగ్గర బాగానే నెట్టుకొస్తుంది. పోటీగా ఎలాంటి సినిమాలు లేకపోవడం స్కందకు బాగానే కలిసి వస్తుంది. మరీ ముఖ్యంగా బీ, సీ సెంటర్‌లలో స్కంద ఇప్పటికీ డీసెంట్ కలెక్షన్‌లు రాబడుతుంది. ఇక రామ్ పోతినేని ప్రస్తుతం పూరితో కలిసి డబుల్ ఇస్మార్ట్ చేస్తున్నాడు. ఇప్పటికే మూడు షెడ్యూల్స్ కూడా పూర్తయిపోయాయి. ఈ సారి మరింత బిగ్ స్కేల్‌లో పాన్ ఇండియా సినిమాగా డబుల్ ఇస్మార్ట్‌ను రూపొందిస్తున్నారు. ఇక షూటింగ్ మొదలై ఇన్ని నెలలు గడుస్తున్న ఈ సినిమాలో రామ్‌కు జోడీగా ఎవరు నటిస్తున్నారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. మేకర్స్ సైతం దీనిపై ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. కాగా తాజాగా ఈ సినిమాలో రామ్ పక్కన నటించేందుకు బాలీవుడ్ హీరోయిన్‌ను రంగంలో దింపేందుకు మేకర్స్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంతకీ ఆ బాలీవుడ్ హీరోయిన్ ఎవరా అనుకంటున్నారా? తనెవరో కాదు సైఫ్ అలీఖాన్ పెద్ద కుమార్తె సారా అలీఖాన్. ప్రస్తుతం ఈ బ్యూటీ బాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ హిట్లతో దూసుకుపోతుంది. ఈ క్రమంలో రామ్ పక్కన సారానే ఎంపిక చేయాలని మేకర్స్ ప్రయత్నాలు జరుపుతున్నారట. ఇందులో నిజమెంతుందో తెలియదు కానీ.. ఇదే నిజమైతే సారాకు తొలి తెలుగు సినిమా ఇదే అవుతుంది. మూడు నెలల కిందట ప్రారంభమైన డబుల్ ఇస్మార్ట్ చక చక షూటింగ్‌ను కంప్లీట్ చేసుకుంటుంది. ఇప్పటికే సగం షూటింగ్ పూర్తయిందని ఇన్‌సైడ్ టాక్. బిగ్ బుల్‌గా సంజయ్ దత్‌కు సంబంధించిన షూటింగ్ పార్ట్ చివరి దశకు వచ్చేసిందట. లైగర్ వంటి అల్ట్రా డిజాస్టర్ తర్వాత కాస్త సైలెంట్ అయిన పూరి.. ఈ సినిమాతో ఎలాగైనా సాలిడ్ కంబ్యాక్ ఇవ్వాలని కసితో ఉన్నాడు. మణిశర్మ ఈ సినిమాకు స్వరాలు అందించబోతున్నట్లు సమాచారం.




## ఈ సారి మోత మాములుగా ఉండదు!

ఇంకా మూడ్నెళ్లకు పైగా ఉన్న గుంటూరు కారం సినిమాపై జనాల్లో మాములు అంచనాల్లేవు. ఈ సారి సంక్రాంతికి బాక్సాఫీస్ బద్దలైపోవడం ఖాయమని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. గురూజీ సైతం మహేష్‌బాబును ఊరమాస్‌గా చూపించబోతున్నాడట. ఇన్ని రోజులుగా కాస్త సాఫ్ట్ కార్నర్ ఉన్న రోల్స్ చేసిన మహేష్.. ఈ సారి మాస్‌తో పిచ్చెక్కించడానికి రెడీ అయిపోతున్నాడు. ఇప్పటికే రిలీజైన పోస్టర్‌లు, గ్లింప్స్ గట్రా ఫ్యాన్స్‌ను ఓ రేంజ్‌లో ఆకట్టుకున్నాయి. ఇక ఈ సినిమా ఆర్నేళ్ల ముందే సంక్రాంతి స్లాట్‌ను బుక్ చేసుకుని అదే దిశగా పరుగులు పెడుతుంది. ప్రస్తుతం చిత్ర యూనిట్ నిర్విరామంగా షూటింగ్‌ను జరుపుతున్నారు. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా బిజినెస్ లెక్కలు ఒక్కొటి బయటకు వచ్చి సంచలనం రేపుతున్నాయి. ఆ మధ్య దిల్‌రాజు ఈ సినిమాను ఒక్క నైజాం రైట్స్‌నే రూ.40 కోట్ల పెట్టి కొన్నాడని న్యూస్ తెగ హల్ చల్ చేసింది. తాజాగా ఈ సినిమా ఓవరల్ బిజినెస్ చూస్తే కళ్లుచెదరడం ఖాయం. ఇక ఈ సినిమా ఓవరల్ బిజినెస్ అక్షరాల రూ.120 కోట్లు. ఒక రీజినల్ సినిమాకు ఈ రేంజ్ థియేట్రికల్ బిజినెస్ అంటే మాములు విషయం కాదు. పైగా అతడు, ఖలేజా వంటి క్లాసిక్స్ తర్వాత వీళ్ల కాంబోలో సినిమా తెరకెక్కుతుండటంతో డిస్ట్రిబ్యూటర్‌లు ఎంత రేటైనా పెట్టడానికి రెడీగా ఉన్నారట. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమాలో మహేష్‌కు జోడీగా శ్రీలీల, మీనాక్షీ చౌదరీలు నటిస్తున్నారు. థమన్ స్వరాలందిస్తున్నాడు. ఇప్పటికే ఓ పాటను రెడీ కూడా చేశాడట. దసరా సందర్భంగా ఈ పాటను రిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.



# ఆ కోరిక ఇప్పుడైనా తీరబోతోందా?

బుట్ట బొమ్మ పూజాహెగ్డే జిమ్‌లో విపరీతంగా కసరత్తులు చేస్తుంది. అయితే ఆమె ఇప్పుడు ప్రత్యేకంగా చేస్తుందేమీ కాదు. కానీ ఇంకొంచెం ఎక్కువ కష్టపడుతోంది. అందుకు కారణం లేకపోలేదు. పూజాకు యాక్షన్ కథలంటే ప్రాణం. ఆ తరహా కథల కోసం ఎంతోకాలంగా వేటలో ఉంది. అయితే అలాంటి అవకాశం ఇప్పటి వరకూ దక్కలేదు. కేవలం గ్లామర్ పాత్రలతోనే మెప్పిస్తూ దైసుకెళ్తోంది. పూరి జగన్నాథ్ 'జనగణమన'లో యాక్షన్ పాత్ర చ్ఛేస అవకాశం దొరికినా.. ఆ చిత్రం ఆగిపోయింది. అయితే ఇప్పుడామె తన కలను నెరవేర్చుకునే పనిలో పడింది. ఇటీవల ఓ భారీ ప్రాజెక్ట్‌కు ఓకే చేసిందని సమాచారం. అందులో ఆమె పాత్ర పూర్తిగా యాక్షన జానర్‌లో ఉండబోతోందట, దీనికోసమే పూజ ప్రస్తుతం బాక్సింగ్, మిక్స్ మార్షల్ ఆర్ట్స్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకుంటోంది. జిమ్‌లో కఠిన కసరత్తులు చేస్తోంది. దీనికి సంబంధించిన ఫొటోలో నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన వెలువడబోతుందని పూజా సన్నిహితుల నుంచి సమాచారం. ( అయితే చూస్తుండగానే పూజాహెగ్డే తెలుగు ఇండస్ట్రీలో అడుగుపెట్టి ఈ నెలతో పదేళ్లు పూర్తి కావొస్తుంది. ప్రారంభం ఫ్లాప్ సినిమాతోనే అయినా ఆ తర్వాత వరుసగా అగ్ర హీరోల సరసన అవకాశాలు అందుకుని హిట్ అందుకుని టాలీవుడ్‌కు గోల్డెన లెగ్‌గా మారింది. ఆచార్య తర్వాత తెలుగులో మరో సినిమా అంగీకరించలేదు. ్గుంటూరు కారం'లో అవకాశం వచ్చినా డేట్స్ క్లాష్ వల్ల ఈ చిత్రం నుంచి బయటకు వచ్చింది. ప్రస్తుతం బాలీవుడ్‌లో బిజీగా ఉంది.



Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com